ప్రచురణయోగ్యమైన

**భారత అత్యున్నత న్యాయస్థానం.**

**క్రిమినల్ అప్పీలేట్ అధికారపరిధి.**

**క్రిమినల్ అప్పీలు నం.762/2012**

**వహీదా** **...అప్పీలు**

**దారు(లు)**

వర్సెస్

**తమిళ నాడు రాష్ట్రం** **....ప్రతివాది(లు)**

**తీర్పు**

**దినేష్ మహేశ్వరి, న్యాయమూర్తి**

1. స్పెషల్ లీవ్ పై గల ఈ అప్పీల్ క్రిమినల్ అప్పీల్ నెం.1/2010 లో తేదీ 9.3.2010 నాడు జారీ కాబడిన తీర్పు మరియు ఉత్తర్వుకు వ్యతిరేకముగా దాఖలు చేయబడెను. ఆ కేసులో మద్రాసు ఉన్నత న్యాయస్థానము వారు, సెషన్స్ జడ్జి , మహిళా కోర్టు, పెరంబలూర్ , సెషన్స్ కేస్ నెం.9/2008 లో తేదీ 15.10.2009 నాడు శిక్ష విధిస్తూ జారీ చేసిన తీర్పును కొట్టి వేస్తూ, భారతీయ శిక్షాస్మృతి, 1860 లోని (ఐ పి సి ) సెక్షన్ 302 కింద అప్పీలు దారు శిక్షార్వురాలని, జీవిత కాల ఖైదు ను మరియు 2000/- రూపాయల జరిమాణమ విధించి, అట్లు కట్టుటలో విఫలమైతే షరతులు విధించిరి.

2. సంక్షిప్త రూపముగా, ఈ కేసులో గమనించదగినదేమంటే, అప్పీలుదారు తన 5 సంవత్సరముల వయసు కలిగిన బిడ్డను, తేదీ 21.06.2007 ఉదయము పెరంబలూర్ లోని తన అత్తగారింట్లో హత్య చేసిన నేరముకు ఆమెకు శిక్ష విధింపబడెను. ప్రాసిక్యూషన్ వారి కథనము ప్రకారము జీవనోపాధి కొరకు అప్పీలుదారు భర్త విదేశంలో నివసించుచున్నాడు మరియు అప్పీలు దారు ఎక్కువగా కొలక్కుడిలో తన తండ్రి వద్దనే వుండును. అయిననూ, బిడ్డ యొక్క పెంపకము మరియు విద్యనభ్యసింపచేయుటకు అప్పీలు దారు అత్తగారింట్లో వుండాలని బలవంత పెట్టుట వలన ఆమె వేరుగా వుండాలనే తన కోరికకు ఆ బిడ్డ అడ్డంకిగా వున్నదని తలంచి, ఆమె అత్తగారు ఇంటి నుండి బయటికి వెళ్లినపుడు బిడ్డకు ఊరి వేసి చంపెను. అప్పీలు దారు తన బిడ్డతో వుండగా చివరిసారిగా చూచిరి, బిడ్డను చంపిన తరువాత, ఆమె అత్త మరియు మిగతా సాక్షులు నేరస్థలము వద్దకు రాగా, ఆమె పారిపోయెను మరియు మధ్యాహ్నము తరువాత పెరంబలూర్ కొత్త బస్ స్టేషన్ వద్ద ఆమెను అదుపులోనికి తీసికొనిరి. పోస్ట్ మార్టం నివేదిక ప్రకారము ఊరి వేయుట వలన ఊపిరి ఆగిపోయి బిడ్డ చనిపోయెను. విచారణ సమయములో ఒక్కరు తప్ప మిగతా ప్రాసిక్యూషన్ సాక్షులందరూ అప్పీలు దారుకు వ్యతిరేకముగా చేసిన ఆరోపణలను ఒప్పుకొనిరి కానీ ఆమె తండ్రి మాత్రము ఈ విధముగా పేర్కొనెను. ఆ సంబంధిత సమయములో అప్పీలు దారు కొలక్కుడిలో అతని దగ్గరనేవున్నదనీ బిడ్డ యొక్క చావు వార్త వినిన తరువాత అతడు ఆమెతో కలిసి పెరంబలూర్ వెళ్లెనని తెలిపెను. ఎవిడెన్స్ ను పరిశీలించిన తరువాత ట్రయల్ కోర్టు వారు తేదీ 15.10.2009 నాడు జారీ చేసిన తీర్పులో నిందితురాలు అప్పీలు దారు తరుపున వేడుకొనిన ఎలిబీ ని

నిరాకరిస్తూ, ఉరి వేయుట వలన ఊపిరాడని స్థితిలో బాధిత బిడ్డ చనిపోయెననియు మరియు బిడ్డ ప్రాణముతో వుండగా, చివరి సారి అప్పీలుదారు దగ్గరనే వున్నదనియూ, అప్పీలు దారు ఎటువంటి పరిస్థితులలో బిడ్డ చనిపోయినది నిరూపించ లేక పోయినదనియు, ఈ విషయాలన్నీ అప్పీలు దారుకు వ్యతిరేకముగా నిరూపించబడెనని పేర్కొనెను. కాబట్టి అప్పీలుదారుకు ఐ పి సి లోని సెక్షన్ 302 క్రింద నేరమునకు శిక్ష విధించబడునని తెలిపెను, అప్పీల్ లో ఉన్నత న్యాయస్థానము ట్రయల్ కోర్టు వారి పరిశీలనలతో  సమ్మతించుచూ, అప్పీలుదారు అపరాధిత మానవ వధ్ధ చేసేననుటకు కావలసినవన్నియూ స్థిరపర్చబడి రికార్డులో స్పష్టముగా వున్నవని తీర్మానించెను.

2.1 ఈ అప్పీల్ లో రెండు కోర్టుల యొక్క ఉమ్మడి పరిశీలనల గూర్చి ముఖ్యముగా ప్రాసిక్యూషన్ సాక్షులు చెప్పిన వాటిలో గల కొంత విభేదము గూర్చి ప్రశ్నించబడెను మరియు ప్రాసిక్యూషన్ వారు బలమైన పరిస్థితులనే గొలుసు ఊహాధారణకు దారి తీయవచ్చుననీ, అప్పీలు దారు తన స్వంత బిడ్డనే చంపినదని నిరూపించుటలో విఫలమాయెననెను.  ఇట్టి వాదనలకు వ్యతిరేకముగా ప్రాసిక్యూషన్ వారి ఎవిడెన్స్ మరియు రెండు కోర్టుల పరిశీలనలు సూచించబడెను.

3.  వాదనలకు మరియు తీర్మానము చేయుటకు ఎదురౌతున్న ప్రశ్నలకు సంబంధించి, సంబంధిత వాస్తవములు మరియు నేపధ్యములోని సంగతులు మేము ఈ విధముగా గమనించించితిమి.

3.1 ఈ కేసులో, పిడబ్యూ -1 బషీరా, అప్పీలు దారు అత్త, బాధిత బిడ్డ ఆమె స్వంత తల్లి చేతనే చంపబడేనని సమాచార మందించగా, ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్ ఐ ఆర్ ) నెం.328/2007 గా తేదీ 21.06.2007 నాడు ఉదయము 9.00 గంటలకు పెరం బలూర్ పోలీసు స్టేషన్ లో నమోదు కాబడినది. ఎఫ్ ఐ ఆర్ లో గల సంబంధిత సంగతులు పి డబ్యూ - 10, సుబ్బు లక్ష్మి, ఎస్.ఐ, పెరంబులూర్ చేత వ్రాయబడినవి ఈ క్రింద విధంగా వున్నది.

"...నా మనుమరాలుకు 5 సంవత్సరముల వయసు కాబట్టి ఆమె పెరంబలూర్ కు వెళ్ళి, నా ఇంట్లో వుండి బిడ్డను చదివించాలని నా కొడుకు రియాత్ నుండి కోలక్కుడికి మాట్లాడెను. అందువలన, వహిదా ను తేదీ 18.06.07 నాడు ఆమె తండ్రి మనమరాలు ఫర్ హానాతో సహా తీసికొని వచ్చి పెరంబలూర్ లోని నా ఇంట్లో విడిచిపెట్టెను. ఆమె వచ్చిన తరువాత 2 రోజులు ఆహారము సరిగా తినలేదు మరియు నాతో మాట్లాడలేదు మరియు నా కోడలు వహీదా నాతో గొడవ పది, కొలక్కుడికి వెళ్ళవద్దని హెచ్చరించగా, ఈ బిడ్డ వలననే శాంతిగా బ్రతక లేకపోతున్నానని చెప్పింది. నా భర్త కూడా నన్ను అనుమానిస్తున్నాడు , నీవు కుండా నన్ను కోలక్కుడికి వెళ్లనివ్వడము లేదు. ఈ బిడ్డను అంతము చేస్తే తప్ప నేను సుఖముగా బ్రతక లేను అనెను. నేను, నా కూతురు ముంతాజ్, నా రెండవ కోడలు ఆశ మరియు నా పొరుగున వుండే కమల తేదీ 20.06.2007 రాత్రి హెచ్చరించాము. తేదీ 21.06.2007 ఉదయము 8 గంటలకు నేను వెళ్ళి బిడ్డ కొరకు ఇడ్లి తెస్తానని చెప్పితిని. నా కూతురిని ఇక్కడ చదివించలేనని, కొలక్కుడికి వెళతానని ఆమె చెప్పినది. అందువలన నా కోడలు వహీదాకు నాకు మధ్య గొడవ జరిగినది. నేను చూద్దాము అని చెప్పి ఇడ్లీ తేవడానికి వెళ్లాను. ఆ సమయానికి నా కూతురు

ముంతాజ్ మరియు నా కోడలు ఆశా నన్ను చూచుటకు వచ్చిరి. వాళ్ళతో పాటు నేను ఇడ్లీ కొనడానికి వెళ్లుచూ డబ్బులు తీసికొని వెళ్ళనందున డబ్బులు తీసికొనుటకు ఇంటికి వచ్చితిని. ఆ సమయములో నా కోడలు వహీదా 5 సంవత్సరాల వయసుగల నా మానమరాలు ఫర్హానా యొక్క మెడకు చీర కొంగుతో ముడి వేయుచు దానిని బిగించుచుండెను. అది చూడగానే ఎందుకు నా మానవరాలిని చంపుచున్నావని గట్టిగా అరి చితిని. నా మనమరాలి మెడను చీరతో బిగించి చంపుచు , ఆమె మమ్మలను త్రోసివేసి గుమ్మముగుండా పారిపోయెను. నా కేక వినగానే, పొరుగు వారైన కమల మరియు జయరామన్ పరుగెత్తుకొని వచ్చిరి. బిడ్డను నేను తాకి చూచితిని. ఆమె చనిపోయినది

3.2 ఎఫ్ ఐ ఆర్ (ఎక్స్.పి.10) నమోదు కాగానే ప్రథమ విచారణాధికారి పి.డబ్యూ-12 తీరు జి. అయ్యనార్, సంఘటనా స్థలమునకు వచ్చెను. శవము యొక్క ఫోటో (ఎక్స్ 8-11) తీయబడినవి. ముసాయిదా రూపచిత్రణ (రఫ్ స్కెచ్ ) ఎక్స్ 8-12 మరియు శవ పంచనామా నివేదిక తయారు చేయబడెను మరియు మృత దేహము శవ పరీక్ష కొరకు పంపబడెను. శవ పరీక్ష నివేదిక ప్రకారము (ఎక్స్.పి.5) భాధిత బాలిక మెడపై 20 సెంటి మీటర్ల పొడవు, 2 సెంటి మీటర్ల వెడల్పు గల గాయము కలదు. బాధిత బాలిక ఊరి బిగించుట వలన ఊపిరాడక చనిపోయెను.

3.3 ప్రథమ విచారణాధికారి, తిరు జి.అయ్యనార్ పి డబ్యూ-12 ప్రకారము అప్పీలు దారును పెరంబలూర్ లోని న్యూ బస్ స్టాండ్ లోని స్త్రీల వాష్ రూమ్ వద్ద సుమారు 5-00 pm కు

అదుపులోనికి తీసుకొనిరి. అప్పీలుదారు అరెస్టు తరువాత, బిడ్డకు ఊరి వేసిన చీరను గుర్తించేనని ఆరోపించబడెను మరియు అట్టి చీరకు రక్తపు మరకలు గలవని సాక్షుల సమక్షములో దానిని స్వాధీనము చేసుకొనిరి మరియు అప్పీలు దారును అరెస్టు చేసిన తరువాత ఆమె ఒప్పుకోలు వాంగ్మూలమును ఇవ్వగా pw-12 దానిని సాక్షుల సమక్షములో రికార్డు చేసెను. తరువాత డి.శివ సుబ్రమనియన్ విచారణను చేపట్టి, అప్పీలు దారుకు వ్యతిరేకముగా ఐ పి సి లోని సెక్షన్ 302 క్రింద నేరమునకు గాను నేరారోపణ పత్రము (చార్జ్ షీట్)ను దాఖలు చేసెను. అప్పగించిన తర్వాత, అప్పీలుదారు నేరమును ఒప్పుకోనందున మహిళా కోర్టు, పెరంబలూర్ సెషన్స్ జడ్జి సెషన్స్ కేస్ నెం.9/2008 గా విచారింపబడెను.

4. విచారణలో ప్రాసిక్యూషన్ వారు మొత్తము 14 మంది సాక్షులను విచారించిరి. సంఘటనకు సంబంధించిన ముఖ్యమైన సాక్షిగా అప్పీలు దారు యొక్క అత్త మరియు సమాచారకురాలు ప్రథమ సాక్షి pw -1. బషీరాను విచారించిరి. మిగతా నలుగురు సాక్షులు pw-1 యొక్క కుమారై ముంతాజ్ pw-2,pw -1 యొక్క ఇంకొక కోడలు ఆశా pw-3, pw -1 యొక్క ఇంటి యజమానురాలు షార్ ఫున్నిషా ,pw -4,pw -1 యొక్క పొరుగున వుండే తిరు జ్యోతి ,pw -5 సంఘటన జరిగిన వెంటనే అక్కడకు చేరుకొని సాక్షులుగా చెప్పుకొనిరి. Pw -8 డాక్టర్ శరవరన్ మరియు Pw-13 డాక్టర్ కార్తికేయన్ ఎ.పోస్ట్ మార్టం నివేదికలో బాధిత బాలిక యొక్క థైరాయడ్ కార్టీలేజ్ ఎముకకు సంబంధించిన నివేదిక గూర్చి ప్రమాణ పూర్వకముగా సాక్షిమిచ్చిరి. pw -9, దేవరాజ్ గ్రామ పరిపాలనాధికారి మరియు pw-7 సాదిక్ అలీ లను విచారణ ప్రక్రియకు సంబంధించిన

ప్రమాణ సాక్షులుగా విచారించిరి. Pw-10 సుబ్బు లక్ష్మి pw-1 యొక్క వాంగ్మూలమును రికార్డు చేసి, ఎఫ్ ఐ ఆర్ ను లిఖించెను. సంఘాలునా స్థలమును pw-11 మహమ్మద్ మున్వర్ ఖాన్ ఫోటో గ్రాఫర్ ఫోటోలు తీసెను. తిరు జి. అయ్యనార్ pw-12 ప్రాథమిక పరిశోధనను చేయగా,pw-14 శివ సుబ్రమణియన్ ఎస్.ఐ పెరంబలూర్ పరిశోధనను పూర్తి చేసి నేరారోపణ పత్రమును దాఖలు చేసెను. ప్రాసిక్యూషన్ కేసు ను సమర్థించిన సాక్షులే గాక, మరియు సాక్షి pw-6 జమాల్ మహమ్మద్, అప్పీలు దారుని తండ్రి వ్యతిరేకముగా సాక్షామిచ్చుచు, అప్పీలు దారు తన గ్రామమైన కొలక్కుడిలో అతని తోనే వున్నదని పేర్కొనెను. మరో మాటలో చెప్పాలంటే, ఈ సాక్షి అప్పీలు దారు మనవి చేసిన ఎలిబీ ని సమర్థించెను.

5. ప్రస్తుత అప్పీల్ కు సవిస్తరమైన ప్రాసిక్యూషన్ ఎవిడెన్స్ అవసరము లేకపోయినను వినిపించిన వాదనల దృష్ట్యా, సంబంధిత వాంగ్మూల భాగమును ముఖ్యముగా ప్రాసిక్యూషన్ సాక్షులు తెలిపిన సంగతులలో ఏకరీవిగాలేనివి, వైవిధ్యముగా నున్నవి మరియు అప్పీలుదారుమనవి చేసిన ఎలిబీ గూర్చి మేము పరిశీలన చేయుట జరుగును.

5.1 pw-1 బషీరా ప్రాసిక్యూషన్ వారి ముఖ్యమైన సాక్షి, ఆమె ఇచ్చిన సాక్షములో ఇట్లు పేర్కొనెను. ఆమె కొడుకు అబ్దుల్ రహీమ్ అప్పీలు దారుని విహహము చేసి కొనెననియు, వివాహము తరువాత అప్పీలు దారుకు ఒక ఆడపిల్ల పుట్టెననియూ, మరియు అబ్దుల్ రహీమ్ అతను సంపాదించిన డబ్బంతయూ అప్పీలు దారుకు పంపుచుండెననియూ మరియు అబ్దుల్ రహీమ్ అతని కుమార్తి పెరంబలూర్ లోని బడిలో చేరిక చేయవలెనని, ఆతడు అందు కొరకు

డబ్బు పంపెదనని ఆమెతో చెప్పెననీ, తేదీ 18.06.2007 నాడు pw-6 జమాల్ మహమ్మద్ అప్పీలుదారు తండ్రి అప్పీలుదారుని, అబ్దుల్ రహమాన్ అప్పీలుదారుకు డబ్బు లేమి పంపుట లేదని ఆరోపిస్తూ, బిడ్డను పెరంబలూర్ లో చదివించమని pw-1 ను వేడుకొనేనని చెప్పెను, మరియు అప్పీలుదారు 21-06-07 నాడు pw-1 కు రూ.100/- ఇచ్చి ఇడ్లి కొనమని చెప్పాననియూ, ఆమె తిరిగి ఇంటికి వచ్చేసరికి అప్పీలుదారు బిడ్డ పక్కన మౌనముగా కూర్చొనివుండెననియూ , ఆమెను అడుగగా, అప్పీలుదారు బిడ్డను తానే చంపెనని చెప్పెనని పి డబ్ల్యూ -1 తెలిపెను. క్రాస్ ఎగ్జా మినేషన్ లో సంఘటన జరిగిన వెంటనే, ఆమె అప్పీలుదారుతో కలిసి పోలీస్ స్టేషన్ కు వెల్లనని ఈ సాక్షి తెలిపెను. ఆమె వాంగ్మూలం లోని సంబంధిత భాగములు ఈ క్రింద ఇవ్వబడెను.

....సుమారు 10 నెలల క్రితము 18 వ తారీఖు ఆరవ నెలలో, మా కోడలు తండ్రి జమాల్ మహమ్మద్, అతని కుమరై, నిందితురాలును మరియు మా మానవరాలిని పెరంబలూర్ లోని నా ఇంటికి తీసికొని వచ్చెను. మా కోడలు తండ్రి అతని కుమార్తి-నిందితురాలుతో అతడు మరుసటి రోజు అనగా 19 వ తారీఖున తన ఊరికి వెళ్లేదననియూ, ఆమె ప్రతి విషయములో జాగ్రత్త వహించవలెనని చెప్పెను. ఆ మరుసటి రోజు, 19 వ తేదీన నిందితురాలి తండ్రి తన ఊరికి తిరిగి వెళ్ళేను. మరుసటి రోజు అనగా 20 వ తేదీన బుధవారము మేము వంట చేసికొని తిని నా కుమార్తె ముంతాజ్ ఇంటిలో వున్నాము..... నేను ఆమె ఇంటికి 4,5 ఇళ్ల అవతల వేరుగా నివసిస్తున్నాను.(సాక్షి దీనిని తిరిగి చెప్పెను.) నిందితురాలితో ఆమె కుమరై తో సహా నా ఇంటికి రమ్మని మరియు మనము మనవరాలిని బడిలో చేరిక చేసెదమని చెప్పితిని. దానికి అప్పీలు దారు

ఒప్పుకొని బుధవారము రాత్రి నేను, నిందితురాలు, మరియు మనవరాలు ఫర్హానా, ముగ్గురము కలిసి రాత్రి నిద్రపోవుటకు నేను అద్దెకున్న ఇంటికి వెళ్లితిమి. మరుసటి రోజు ఉదయము సుమారు 6-00 గంటలకు సొసైటీ పాలు తెచ్చుటకు వెళ్లితిని....పాలు తీసుకొని వచ్చి, టీ చేసి, ఆమెకిచ్చితిని, తరువాత మాంసము తెస్తానని ఆమెతో చెప్పితిని. అందుకు నిందితురాలు మాంసము అక్కరలేదని ఇడ్లీ తెమ్మని 100 రూపాయలు ఇచ్చింది. అప్పుడు సమయము ఉదయము 7 గంటలు కావస్తుంది. నేను రైతు బజారుకు వెళ్ళితిని. 100 రూపాయలకు చిల్లర తీసుకొని, ఇడ్లీ తీసుకొని ఇంటికి వచ్చుటకు కొంత సమయము పట్టినది. అదే రోజు అనగా, 21 వ తారీఖు ఉదయము 6 గంటలకు విదేశము నుండి నా కొడుకు అబ్దుల్ రహమాన్ నా కుమార్తి ముంతాజ్ కు ఫోన్ చేసెను. ఆ సంగతి నేను ఇడ్లీ తీసుకొని ఇంటికి వెల్లుచుండగా, నా కుమార్తె ముంతాజ్ ఇల్లు దారిలో వున్నందున ఆమె నాకు ఆ సమాచారమిచ్చెను. నేను ఇడ్లీ కొని నా ఇంటికి వెల్లితిని. నేను గ్లాసులో పోసిన టీ అక్కడే ఉంది. ఆ టీ నా మనవరాలి కోసము పెట్టితిని. అది అలానే వున్నది. ఆ సమయములో నిందితురాలు వహీదా పడుకొని వున్న నా మనవరాలి దగ్గర కుర్చొని వున్నది. నేను ముంతాజ్ నాకు తెలిపిన సంగతులు ఆమెతో చెప్పి, మనవరాలిని లేపి టీ ఇమ్మని చెప్పెను. అందుకు నిందితురాలు నిశ్శబ్ధముగా కూర్చొని వున్నది. నా మానవరాలిని బడిలో చేరిక చేయుట గూర్చియూ మరియూ ఆమె నా కొడుకు అబ్దుల్ రహమాన్ తో ఫోన్ లో మాట్లాడాలనియు చెప్పినప్పుడు నిందితురాలు పోలీస్ స్టేషన్ ఎక్కడున్నది అని అడిగెను. నేను ఆమెతో నేనేమి చెప్పచ్చున్నాను నేనేమి అడుగుచున్నావని ప్రశ్నించితిని. దానికి నిందితురాలు ఆమె కుమార్తె ను చంపివేసితినని చెప్పెను. జన్మనిచ్చిన ఏ తల్లి కూడా

కూతురును చంపదనీ, నీవు మరలా అబద్ధము చెప్పుచున్నావని చెప్పగా, నా కుమార్తె ముంతాజ్, నడిపి కోడలు ఆషా బేగము నా ఇంటిలోనికి వచ్చిరి. జనము కూడా పోగైరి. నాకు మగతగా వుంది. వారు నన్ను ప్రక్కింటికి తీసుకొని వెళ్ళి కూర్చోబెట్టిరి. అన్వర్ బాష ఫోన్ చేయగా, పోలీస్ అధికారులు మా ఇంటికి వచ్చిరి. వారు నన్ను పోలీస్ స్టేషన్ కు పిలవగా, జరిగినదంతా వారికి చెప్పితిని. పోలీస్ అధికారులు దానిని రికార్డు చేసిరి దానిపై నా ఎడమ చేతి బొటనవేలు ముద్రవేసితిని. అది నాకు చూపించిరి. తేదీ 21.06.2007 నాటి ఫిర్యాదును సాక్షికి చూపగ సాక్షి దానిని ఆమోదించెను. అట్టి ఫిర్యాదు ఎక్స్-పి 1 గా మార్క్ చేయబడెను... నిందితురాలు చీర కొంగును బిడ్డ మెడకు బిగించి చంపితినని తెలిపినది, పోలీసువారు నన్ను విచారించగా , ఏమి జరిగినదో, దాని గూర్చి వాంగ్మూలము ఇచ్చితిని.

<u>క్రాస్ ఎగ్జామినేషన్</u>- నా మనవరాలి హత్య జరిగిన రోజు ఉదయము 8-00 గంటలకు పోలీసు వారు మా ఇంటికి వచ్చిరి. బిడ్డ చనిపోవుట చూచి పోలీసువారు నన్ను మరియు నిందితురాలైన కోడలను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చిరి. చీఫ్ ఎగ్జామినేషన్ లో చెప్పినదే పోలీస్ స్టేషన్ లో కూడా తిలిపితిని. నా ఇంటి ముందు ఎవరైనా గట్టిగా మాట్లాడితే నా కుమరై ముంతాజ్ ఇంటిలోని వారికి వినబడును. నా కొడుకు షమ్ సుద్దీన్ అతని బార్య ఆశా బేగమ్ వేరే వీధిలో నివసించుచున్నారు. నేను ఇడ్లీ కొనుకొని తిరిగి వచ్చినప్పుడు ఆశా బేగమ్ మరియు షమ్ సుద్దీన్ నా కుమార్తె ముంతాజ్ ఇంటిలో లేరు. మేము మనవరాలిని బడిలో చేర్చుటకు ఎలాంటి చర్య తీసుకోనందున, తేదీ 20 నాడు నిందితురాలి తండ్రి మా మనవరాలు ఫర్ హానాను మా ఇంటిలో వదిలి, కొల్లకుడి గ్రామమునకు వెళ్లిపోయెనని చెప్పినచో అది తప్పు. నేను బిడ్డ చనిపోవుట

చూచి కేక పెట్టగా 10 లేక 15 అడుగుల దూరములో ముంతాజ్ మరియు ఆశా బేగమ్ వచ్చు చుండిరి. మా ఇంటి యజమాని పేరు మజీద్ . అస్ బెస్టాస్ రేకులతో కప్పబడిన పోర్టికో భాగములో నేను నివసించుచున్నాను. దానికి ఒకే తలుపు కలదు. నేను పోర్టికో భాగములో వున్నందున, దానికి కిటికీలు లేవు, నేను ఇడ్లీ తీసుకొని తిరిగి రాగా, ఇంటి తలుపు గట్టిగా మాయబడినది. నేను బలముగా తట్టి, తెరచితిని. మరుసటి రోజు 6 గంటలకు నేను సొసైటీ మిల్క్ తెచ్చితినని పోలీసు విచారణలో చెప్పలేదనుట తప్పు. టీ తయారు చేసిన తర్వాత నా కోడలు నిందితురాలికి ఇచ్చితిననియు, నిందితురాలు నాకు 100 రూపాయలు ఇడ్లీ తెచ్చుటకు ఇచ్చినదనియు నేను రైతు బజారుకు ఇడ్లీ తెచ్చుటకు వెళ్ళి, తిరిగి వచ్చాక అబ్దుల్ రహీమ్ నా కుమార్తె ముంతాజ్ తో ఫోన్ లో మాట్లాడిన సంగతి పోలీస్ విచారణలో చెప్పలేదనుట అబద్ధము, చీఫ్ ఎగ్జామినేషన్ లో చెప్పినట్లుగా, ఫిర్యాదు లోనూ, పోలీసు విచారణ లోనూ, నేను తిరిగి వచ్చేసరికి నా మనవరాలి కోసము వుంచిన టీ అలాగే వున్నదని ఎందుకు మనవరాలిని లేపి టీ ఇవ్వలేదని కొడలిని అడగగా ఆమె మౌనముగా కూర్చున్నదని రెండవ సారి నిందితురాలిని అడగగా ఆమె బిడ్డను చంపితినని చెప్పినని చెప్పలేదనుట అబద్ధము .... నా పెద్ద కొడుకు జమాల్ మహమ్మద్, వేరొక కోడుకు షమ్ సుద్దిన్ మాత్రమే విదేశము నుండి డబ్బులు పంపుచున్నారు. తన వివాహమైన తరువాత నా పెద్ద కొడుకు అబ్దుల్ రహీమ్ నా గూర్చి పట్టించుకొనందున నేను అతనిపై కోపముతో నున్ననన్నది అబద్దము. నా కొడుకు అబ్దుల్ రహీమ్ మరియు నిందితురాలు నన్ను పట్టించుకొనందున, నా మనవరాలు ఫర్ హానాను నాకు అప్పగించిరన్నది అబద్ధము. ఒక వేళ అట్టి కోపముతో నేను, నా కుమార్తె ముంతాజ్ లాలూచి

పడి నా మనవరాలిని చంపితిమనుకొంట, అది అబద్ధము. ఒక వేళ షమ్ సుద్ధీన్ విదేశము నుండి వచ్చి నాకు డబ్బులిచ్చి, నన్ను ప్రభావితము చేసి, నేను నిందితురాలిపై తప్పుడు కేసు పెట్టుటకు నన్ను ప్రయోగించినాడని చెబితే, అది అబద్దము బిడ్డ చనిపోయిన వార్త వినిన తరువాత నిందితురాలు సాయంత్రము 5.00 గంటలకు కొల్లకుడు గ్రామము నుండి పెరంబలూర్ కు వచ్చినదనియు మేమందరము కలసి ఆమెను పొలీసులకుఅప్పచెప్పితిమని ఒకవేళ అంటే, అది పూర్తిగా అబద్దము.

5.2 pw-2 ముంతాజ్,pw-1 యొక్క కూతురుకు సంఘటనకు సంబంధించి పూర్తిగా తెలుసునని pw-1 చెప్పెను. Pw-2 ఇచ్చిన సాక్ష్యము లోని సంబంధిత భాగము ఈ క్రింద ఇవ్వబడెను. ".....నిందితురాలి కుమార్తె పేరు ఫర్హానా బాలిక 21-6-2007 నాడు చనిపోయేను. రెండు రోజుల క్రితము నిందితురాలు మరియు ఆమె కూతురు పెరంబలూర్ లో అతిధులుగా నున్నారు. మా అమ్మ నా ఇంటికి కాస్త దూరములో నున్న ఇంటిలో వేరుగా జీవిస్తుంది. ఆ సమయంలో పెరంబలూర్ కు వచ్చిన నిందితురాలు ఆమె కుమార్తె మా అమ్మతో కూడా నివసించుచున్నారు. నిందితురాలు ఆమె కుమార్తె మా అమ్మ ఇంటిలో వేరుగా ఉంటున్నారు. సంఘటన జరిగిన రోజు ఉదయం 7-30 -8-00 గంటల మధ్యలో మా అమ్మ ఇడ్లీ తెచ్చుటకు వెళ్ళినది. మా అమ్మ ఇడ్లీ తెచ్చి, ఇంటికి రాగానే కేక వేసేను. జనం అక్కడ మూగిరి. మేము ఆ ప్రదేశమునకు వెళ్లితిమి. నిందితురాలి కుమార్తె చనిపోయియుండుట చూచితిమి. ఏ మైనదని నిందితురాలిని అడుగగా, ఆమె బిడ్డను చంపివేసినదని చెప్పెను. ( సాక్షి మరియొకసారి ఈ విషయము తెలిపెను) అదే రోజు ఉదయం 7-00 గంటలకు మా

చిన్నన్నయ్య  అబ్దుల్ రహీమ్ ఫోన్ చేసి  నిందితురాలు ఎక్కడకు వెళ్లరాదని నిందితురాలి కుమార్తెను బడిలో చేర్చాలని చెప్పెను మరియు నిందితురాలు తన కుమార్తెను పెరంబలూర్ లో బడిలో  చేర్చమని మరియు మా అమ్మతో కలసి ఉండాలని నేను నిందితురాలితో చెప్పాలని మా చిన్నన్నయ్య చెప్పెను.  మా అమ్మ ఇడ్లీ తీసుకొని  ఇంటికి వచ్చేక మా చిన్నన్నయ్య అబ్దుల్ రహీమ్ చెప్పిన విషయాలు ఆమెతో చెప్పితిని.  మా చిన్నన్నయ్య నిందితురాలిని  నా  ఇంటిలో పెట్టుకోమని ఫోన్ లో చెప్పెను.  ఆ విధముగా చేయుటకు ముందే, సంఘటన జరిగినది. ఫర్హానా ముక్కు నుండి, నోటి నుండి రక్తము వచ్చి  ఆమె చనిపోయియుండుట చూచితిమి. పోలీసు అధికారులు నన్ను విచారించగా నేను పైన తెల్పిన వివరములను చెప్పితిని అంతే.

క్రాస్ ఎగ్జామినేషన్:-  మా అమ్మ ఇడ్లీ తెచ్చిన 5 నిమిషాలలో గట్టిగా అరిచెను.  ఆ సమయానికి 20 లేక 30 మంది అక్కడ గుమికుడిరి.  వెంటనే 9:30 మరియు 9:45 A.M కు పోలీసులు వచ్చిరి,  నేను అక్కడకు వెళ్ళి చూచిన తరువాత నిందితురాలిని అడుగగా, నిందితురాలు మౌనము వహించేను.  ఇదే విషయము నేను చీఫ్ ఎగ్జామినేషన్లో  చెప్పిరి. కానీ,పోలీస్ అధికారుల పరిశోధనలో ఆ విషయము చెప్పలేదు.  అదే రోజు ఉదయము 7:00 గంటలకు అబ్దుల్ రహీమ్ చేసిన ఫోన్ గురించి మరియు ఆ సంభాషణా వివరాలు మరియు  మా అమ్మకు అట్టి సమాచార మిచ్చినట్లుగా చీఫ్ ఎగ్జామినేషన్ లో నేను పోలీసు విచారణలో చెప్పలేదు. పెళ్లి అయిన తర్వాత నిందితురాలు ఆమె భర్త మా అమ్మతో మంచి సంబంధముతో మెలగలేదు. నిందితురాలు తన కుమారైను చదువు కొరకు మా అమ్మ ఇంటిలో వదలి 20వ తేదీన

నిందితురాలు కొలక్కుడి గ్రామమునకు వెళ్ళినదని చెబితే, అది అబద్ధము ఆ విధముగా వదిలిన బిడ్డ మరణమునకు కారణము నేను, మా అమ్మ అని చెబితే అదంతా అబద్దము.

5.3 pw-3, ఆశా బేగము,pw-1 యొక్క వేరొక కోడలు కూడా సమయానికి నేరస్థలముకు వచ్చినదని చెప్పబడెను. ఆమె అప్పీలుదారుని ఎందుకు బిడ్డను చంపితివని ప్రశ్నించగా, అప్పీలుదారు జవాబివ్వలేదు. క్రాస్ ఎగ్జామినేషన్ సమయములో ఈ సాక్షి ఆమె, సంఘటనకు పూర్వము 4 సంవత్సరాలు నుండి అప్పీలుదారుతో మాట్లాడుటలేదని తెల్పెను, ఆమె వాంగ్మూలములోని సంబంధిత భాగము క్రింది ఇవ్వబడెను:-

" ....నిందితురాలిక ఫర్హాన అను పేరు గల కూతురున్నది, ఆమె తేదీ 21.06.2007 నాడు చనిపోయినది, నాడు చనిపోయినది సంఘటన సమయములో నిందితురాలు , ఆమె కుమరై బషీరా pw-1 నివసించుచోటనే వున్నారు. మా అత్త ఇడ్లీ తెచ్చిన తరువాత కేక వేయగా, నేను నా ఆడపడుచు ముంతాజ్ మా అత్త ఇంటికి వెళ్ళితిమి. నా ఇంటికి 5 ఇండ్లు అవతల గల ఇంటిలో మా అత్త నివసించును. నేను అక్కడకు వెళ్ళి చూచినప్పుడు నిందితురాలి బిడ్డ చలనము లేకుండా ఉంది. ఒక నర్స్ వచ్చి చూచి, బిడ్డ చనిపోయెనని నిర్ధారించెను. నా ఆడపడుచు ముంతాజ్ నిందితురాలిని ఇట్లనెను. "ఎందుకు ఈ విధంగా చేసేవు. నీకు బిడ్డ ఇష్టము లేక పోతే నా వద్ద వుంచవలసినది" ఆమె నెత్తి బాదుకొనుచుండెను. నేను కూడా నిందితురాలిని ఈ విధముగా ప్రశ్నించితిని. "నీవు చదువుకొన్న స్త్రీవి. అవునా? ఎందుకు బిడ్డను చంపితివి?" మరియు నేను నిందితురాలిపై గట్టిగా అరిచితిని నిందితురాలు ఏమి మాట్లాడలేదు.

పోలీసువారు నన్ను విచారించగా, పైన తెల్పిన వివరములు వారితో చెప్పితిని. ఫర్హాన చావుకు కారణమెవరని అడిగితే, ఆమె తల్లి ఒక్కతే కారణము అంతే.

క్రాస్ ఎగ్జామినేషన్: చీఫ్ ఎగ్జామినేషన్ లో చెప్పిన వాస్తవములను పోలీస్ వారి విచారణలో కూడా తెలిపితిని. సంఘటన జరిగిన రోజు నా భర్త తన సెలవు మీద విదేశము నుండి వచ్చెను. నేను, నిందితురాలు ఒకరితో ఒకరము గత నాలుగు సంవత్సరాలుగా మాట్లాడుకొనుట లేదు. ఫర్హన చనిపోవుటకు రెండు రోజుల ముందు నిందితురాలు తన బిడ్డతో మా ఇంటికి వచ్చింది. ఆమె (నిందితురాలు)భర్త అబ్దుల్ రహీమ్ అమెకు డబ్బులు పంపుట లేదని, ఫోన్ లో కూడా ఆమెతో మాట్లాడుట లేదని, ఆమె తన బిడ్డ ఫర్హానాను చదివించుకోవాలని నా భర్తతో చెప్పేనది. నిందితురాలిని, ఇన్ని సంవత్సరాలుగా మౌనముగా వుండి ఇప్పుడు ఇక్కడకు వచ్చేవా ? అని నా భర్త అడిగెను. తరువాత, నిందితురాలు బిడ్డను తీసికొని మా అత్త ఇంటికి వెళ్లేను. నా ఆడపడుచు బిడ్డ మృతదేహమును చూచిన తర్వాత నిందితురాలిని అడిగిన సంగతులు నేను పోలీస్ విచారణలో చెప్పలేదు. నిందితురాలు ఫర్హాన చావుకు కారణము కాదని చెప్పుట మరియు నిందితురాలికి నాకు మధ్య గత నాలుగు సంవత్సరాలుగా మాటలు లేనందున నిందితురాలికి వ్యతిరేకముగా నేను తప్పుడు సాక్షము ఎత్తి చూపుచున్నాననుట అబద్దము."

5.4 pw-1 యొక్క ఇంటి యజమానురాలు పిడబల్యూ-4 షర్ ఫున్నిసా, వాంగ్మూలములో ఆమె ఇంటికి వచ్చినప్పుడు అప్పీలుదారుతో ఆమె బిడ్డను చూచితిననెను మరియు అప్పీలుదారు

తన బిడ్డను తానే చంపితినని ఒప్పుకొనుట వింటినని చెప్పెను. ఆమె వాంగ్మూలములోని సంబంధిత భాగము క్రింద మరల చూపబడెను:-

"....మా ఇంటిలోని ఒక భాగములో pw-1 బషీరా నివసించుచున్నది. సంఘటన సమయములో, నిందితురాలు బషీరా ఇంటికి అతిథిగా వచ్చెను. అప్పుడే నేనామెను ఎరిగియున్నాను. అంతకు ముందు నిందితురాలు నాకు తెలియదు, నిందితురాలు తన బిడ్డతో, బషీరా ఇంటికి వచ్చి, అక్కడే వుండెను. తేదీ 21.06.2007 నాడు నిందితురాలి బిడ్డ చనిపోయేను. బస్ లో నా బిడ్డను బడికి పంపుటకు పెరంబలూర్ రైతు మార్కెట్ వద్దకు వచ్చి, బిడ్డను పంపిన తరువాత నా ఇంటికి తిరిగి వచ్చితిని. అక్కడి జనము నిందితురాలు తన బిడ్డను చంపివేసినదని మాట్లాడుకొనుచున్నారు. నేను బిడ్డను చూచినప్పుడు నిందితురాలు అక్కడే వుండి ఆమె తన చీర కొంగును బిడ్డ మెడకు బిగించి చంపితినని అక్కడి గుంపుతో చెప్పెను. అప్పుడు నేను అక్కడ వున్నాను. పోలీస్ అధికారులు నన్ను విచారించగా పైన చెప్పిన వివరాలు వారికి తెలిపితిని.

క్రాస్ ఎగ్జామినేషన్ :- గత రెండు సంవత్సరాలుగా బషీరా నెలకు 350/- అద్దెకు మా ఇంట్లో వుంటుంది. నేను నా బిడ్డను బడికి పంపుటకు వెళ్ళి, నా బిడ్డను బడికి పంపిన తరువాత ఇంటికి వచ్చినపుడు నా ఇంట్లో గుంపును చూచితినని పోలీస్ విచారణలో చెప్పలేదనుట సరికాదు. నిందితురాలు తన చీరకొంగుతో బిడ్డకు ఉరివేసి చంపితినని గుమికూడిన వారికి చెప్పనని నేను పోలీసు వారికి చెప్పలేదు. నిందితురాలు నాకు తెలియదని మరియు బిడ్డ చనిపోయిన తేదీ

నాడు నేను నిందితురాలిని చూడలేదని చెప్పుట సరికాదు.  బషీరా నా ఇంటిలో అద్దెకున్నందున నేను తప్పుడు ఎవిడెన్స్ ను చూపిస్తున్నానని చెప్పుట సరికాదు."

5.5  పిడబ్ల్యూ -5 తీరు జ్యోతి,pw-1 యొక్క పొరుగున వుండును.  ఆమె అప్పీలు దారుని చనిపోయిన బిడ్డ వద్ద కూర్చొని వుండగా, పది నిమిషాలు చూచితినని సాక్షామిచ్చెను.  ఆమె వాంగ్మూలము ఉపయోగకరముగా క్రింద ఇవ్వబడినది:-

"నా పేరు జ్యోతి.  నా తండ్రి  పేరు వీరస్వామి. నేను పెరంబలూర్ లో నివసిస్తాను.  మా ఇంటి ప్రక్కగల ఇంటిలో బషీరా నివసించును.  4,5 నెలల క్రితము ఒక రోజు,  బిడ్డ చనిపోయిన తేదీ నాడు నేను నిందితురాలిని 10 నిమిషాలు చూచితిని. ఆ రోజు నిందితురాలి బిడ్డ చనిపోయెను. సాక్షి బషీరా నివసించుచున్న ఇంటిలో నిందితురాలు బిడ్డ మృత దేహము వద్ద కూర్చొని వుండగా ఆ రోజు మాత్రమే నేను నిందితురాలిని చూచితిని.  అప్పటికి ఉదయము 8:00 గంటల లేక 8:15 గంటల అయివుండ వచ్చును.  పిడబల్యూ-1 బషీరా ఏడ్చుచూ, బిడ్డకు జన్మనిచ్చిన తల్లే బిడ్డను హత్య చేసేనని చెప్పెను, నేను ఆమెతో పోలీసు స్టేషన్ కు వెళ్ళమని ఇంకేమి చేయవద్దని చెప్పితిని.  పోలీస్ విచారణలో  ఈ విషయము చెప్పితిని:

క్రాస్ ఎగ్జామినేషన్:  చీఫ్ ఎగ్జామినేషన్ లో చెప్పిన వివరములు పోలీసు విచారణలో చెప్పలేదనుట సరికాదు.  నేను తప్పుడు సాక్షము చెప్పుచున్నాననుట నిజము కాదు."

5.6  ప్రాసిక్యూషన్ వారు ఇద్దరు వైద్య అధికారులను బాధిత బిడ్డ యొక్క మృత దేహము గూర్చిన శవ పరీక్ష గూర్చి విచారించగా, వారు మృత దేహముపై గల గాయములు మరణ

కారణముగా నిర్ధారించిరని గమనించవలెను. Pw-8 డాక్టర్ శరవణన్ మెడచుట్టు 20 సెం.మి. పొడువు మరియు 2 సెం.మి వెడల్పు గల గాయమున్నదని ధృవ పరచెను మరియు థైరాయిడ్ కార్టిలేజ్ ఎముక విరిగినదని అది ఉరి బిగించుట వలన జరిగినదని తెలిపెను. చీర కొంగును మెలిపెట్టి, మెడకు బిగించినప్పుడు బిడ్డకు అట్టి గాయము ఏర్పడుటకు అవకాశమున్నదని అభిప్రాయపడెను. అయిననూ, క్రాస్ ఎగ్జామినేషన్ లో ఒకవేళ చీరను మెడచుట్టు బిగించితే గాయము 2 సెం.మి కన్నా ఎక్కువే వుండునని పేర్కొనెను. అయిననూ, మరోమారు ఎగ్జామినేషన్ లో, ఒక వేళ చీరను తక్కువ పరిమాణములో పూర్తిగా మెలిపెట్టినచో, గాయము 2 సెం.మి కంటే తక్కువే వుండునని విదపరచెను. Pw-13 డాక్టర్ కార్తికేయన్ ఎ. థైరాయిడ్ కార్టిలేజ్ ఎముక గూర్చి నివేదికనిచ్చెను.ఆయన పరీక్షించిన ప్రకారము థైరాయిడ్ ఎముక విరుగుట ఏంటీ మోర్టమ్ అనియూ,ఊరి బిగించుట వలననే జరుగుటకు వీలున్నదని తెలిపెను. ఐననూ, క్రాస్ ఎగ్జామినేషన్ లో ఒక వేళ మెడకు చీరనుపయోగించి ఉరి బిగించితే. గుర్తులు ఏర్పడుటకు తక్కువ అవకాశమున్నది. ఉరి వేయుట వలన ఊపిరాడక , బాధిత బిడ్డ చనిపోయినదనుటలో వివాదము లేదు. కనుక ఈ సాక్షులను మేము విస్తరించి చూచే అవసరము లేదు.

5.7 ఈ విషయములో పోలీసు సిబ్బందికి సంబంధించి,pw-10 సుబ్బ లక్ష్మి సబ్ ఇన్స్పెక్టర్ , పెరంబలూర్ పిడబ్ల్యూ -1 యొక్క వాంగ్మూలమును రికార్డు చేసి, ఎఫ్.ఐ.ఆర్ లెఖించెన. దానిలో pw-1 దాదాపు ఉదయము 9:00 గంటలకు ఫిర్యాదు దాఖలు చేయుటకు పోలీస్ స్టేషన్ కు వచ్చెనని తెలిపెను. క్రాస్ ఎగ్జామినేషన్ సమయములో pw-1 తన ఒరిజినల్

ఫిర్యాదులో బిడ్డ చనిపోయినదని తెలుసుకొని ఆమె ఇంటి బయటికి వచ్చి, గట్టిగా అరిచెనని, సంఘటన జరిగిన వెంటనే అప్పీలుదారుని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చెనను విషయము చెప్పలేదని స్పష్టము చేసెను. ఆమె సంఘటనా స్థలముకు ఉదయము 8:00 గంటలకు వచ్చెనని మరియు సాక్షులను మరియు అప్పీలుదారుని పోలీస్ స్టేషన్ కు తీసికొని వచ్చేనన్న సూచనలను ఆమె క్రాస్ ఎగ్జామినేషన్ లో నిరాకరించెను.

Pw-10 యొక్క సాక్షములోని సంబంధిత భాగము ఈ క్రింద విధముగానున్నది :-

“....నేను తేదీ 21.06.2007 ఉదయము 9:00 గంటలకు డ్యూటిలో వున్నపుడు బషిరా, మహమ్మద్ ఖాసిం భార్య, వయసు 65 సంవత్సరాలు, నెం.230/48, క్రాస్ స్ట్రీట్, రెంగా నగర్, పెరంబలూర్ లో నివసించు ఆమె , స్టేషన్ కు వచ్చి ఫిర్యాదును ఇవ్వగా నేను దానిని లెఖించి, రికార్డు చేసితిని, దానిని నేను బషీరాకు చదివి వినిపించితిని. ఆమె అంతా సరిగానే వున్నదనియూ ఆమెకు సంతకము చేయడం రాదని తెలిపినపుడు ఫిర్యాదులో ఆమె ఎడమ చేతి బొటన వ్రేలు ముద్రను వేయించితిని.....

క్రాస్ ఎగ్జామినేషన్:- ఆమె ఇచ్చిన ఫిర్యాదులో ఫిర్యాది బషీరా, నిందితురాలిని పెరంబలూర్ పోలీస్ స్టేషన్ కు తీసికొని వచ్చినట్లుగా చెప్పలేదు. అన్వర్ భాషా ఆమెతో వున్నట్లు బషీరా వాంగ్మూలములో చెప్పెను.... సాక్షి బషీరా బిడ్డ చనిపోయినది చూచి బయటకు వచ్చి గట్టిగా అరువగా సాక్షులు ముంతాజ్ మరియు ఆశా బేగము అక్కడికి వచ్చిరని చెప్పలేదు. ఉదయము

6:00 గంటలకు బషీరా సొసైటీ మిల్క్ తెచ్చుటకు బయటికి వెళ్ళినట్లు ఫిర్యాదులో చెప్పలేదు. ఆమె పాలు తెచ్చునపుడు మార్గమధ్యములో ఆమె కుమార్తె ముంతాజ్ ను ఆమె ఇంటి వద్ద కలిసి ఆమెతో మాట్లాడినట్లు ఫిర్యాదులో చెప్పలేదు. ఆమె ఇంటికి వచ్చిన తరువాత నిందితురాలు ఇడ్లీ తెమ్మని 100 రూ ఇవ్వగా, ఆమె అది తీసుకొని రైతు బజార్ కు ఇడ్లీ కొనుటకు వెళ్ళెనని సాక్షి బషీరా ఫిర్యాదులో చెప్పలేదు. ఆమె ఇంటికి వచ్చిన తరువాత ఇంటి తలుపు మూసివున్నదని ఆమె తలుపు కొట్టి, తనే తెరచినదని, ఫిర్యాదులో బషీరా చెప్పలేదు. సంఘటన గుర్చి తెలిసిన తర్వాత నేను సంఘటనా స్థలమునకు ఉదయము 8:00 గంటలకే వెళ్ళి, సాక్షులు బషీరా, ముంతాజ్ మరియు ఆశా బేగమ్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చితినని ఒకవేళఅంటే, అదంతా అబద్ధము. నేను ఆ సమయములో నిందితురాలిని పైన తెల్పిన సాక్షులతో పాటు తీసుకొని వచ్చితినని చెబితే అదికూడా అబద్దము....”

5.8 pw-12 తిరు జి.అయ్యనార్ ఈ కేసులో ప్రథమ పరిశోధనాధికారి, తేదీ 21.06.2007 ఉదయము 10-15 కు అతడు ఎఫ్ ఐ ఆర్ ను అందుకొని, పరిశోధన ప్రారంభించెనని తెలిపెను. అందుకొరకు, ప్రారంభించెనని తెలిపెను. అందుకొరకు, అతడు ఘటనాస్థలమునకు వెళ్ళి కొంతమంది సాక్షులను విచారించెననియూ, మహాజల్ ను తయారు చేసేననియూ మరియు చాప మరియు తలగడ వంటి వస్తువులు స్వాధీన పర్చుకొనెనని తెలిపెను మరియు అప్పీలుదారుని పెరంబలూర్ లోని న్యూ బస్ స్టాండ్ వద్ద అదుపులోనికి తీసుకొని సాక్షుల సమక్షములో ఆమె యొక్క ఒప్పుకోలు వాంగ్మూలమును రికార్డు చేసెనని తెలిపెను మరియు

నేరమునకు ఉపయోగించినదిగా చెప్పబడిన చీరను స్వాధీన పర్చుకొనేనని తెల్పెను. సాక్షములోని సంబంధిత భాగము క్రింద ఇవ్వబడినది:-

".....అదే రోజు సుమారు 5:00 గంటలకు పెరంబలూర్ న్యూబస్ స్టాండ్ వద్ద నిందితురాలు వహిదను నేను అదుపులోనికి తీసుకొంటిని, నిందితురాలిని విచారించి ఆమె ఒప్పుకోలు వాంగ్మూలమును సాక్షులైన దేవరాజ్ మరియు పరమేశ్వరన్ సమక్షము లో రికార్డు చేసితిని. నిందితురాలు తన ఒప్పుకోలు వాంగ్మూలములో ఆమె తన బిడ్డకు ఆమె ధరించియున్న చీరతోనే మెడకు ఊరి వేసి చంపెనని ఒప్పుకొనెను. ఆమె ఒప్పుకోలు వాంగ్మూలములోని అవసరమైన భాగము ఇప్పటికే ఎక్స్-పి9 గా గుర్తించ బడెను. ఒప్పుకోలు వాంగ్మూలము ప్రకారము మహిళా పోలీసు సహాయముతో ఆమె కట్టుకున్న చీరను వినతి పత్రము ప్రకారము స్వాధీన పర్చుకొంటిని. అట్టి దాని కొరకైన వినతి పత్రము నాకు చూపించినదే. అది ఇప్పటికే ఎక్స్-పి8 గా గుర్తించబడెను. నేను స్వాధీన పర్చుకున్న చీర నాకు చూపించిన చీరే. అది ఇప్పటికేఎం.ఓ.3...గా గుర్తింపబడెను.

క్రాస్ ఎగ్జామినేషన్ :- ఎక్స్-8 మహాజర్ లో సబ్ ఇన్స్పెక్టర్ సుబ్బలక్ష్మి ద్వారా నిందితురాలికి వేరే చీర ఇవ్వబడినది తెలిపెను. ఆ రోజు సాయంత్రము 5-00 గంటలకు అరెస్ట్ చేయబడిన నిందితురాలును పెరంబలూర్ న్యూ బస్ స్టాండ్ లోని 6:45 గంటల వరకు నేను నిలిపి వేసితిని. ఒప్పుకోలు వాంగ్మూలములోని చివరి భాగములో సబ్ ఇన్స్పెక్టర్ సుబ్బ లక్మిని వేరొక చీర తెచ్చుటకు పంపిరని తెలుపలేదు. మహిళా పోలీసును పంపి వేరొక చీరను తెప్పించరని

సూచించబడినది.....పెరంబలూర్ తో ముద్రించబడిన సాయంత్రపు వార్తాపత్రికలు సాయంత్రము 5-00 గంటలకు వచ్చును. తేదీ 21.06.2007 నాటి మాలై మలర్ వార్తాపత్రిక 5:00 p.m కు పంపిణీ జరిగినది. ఈ కేసులోని నిందితురాలు ఆ రోజు అరెస్టు కాబడినదని ఒక వేళ వార్తా పత్రిక సూచిస్తే, ఆ సంగతి నాకు తెలియదు. నేను అట్టి వార్తను వెల్లడించ లేదు. ఒక వేళ అదే వార్తా పత్రికలో పోలీసు అధికార్లు బషీరాను సాక్షిగా, పరిశోధన జరుపుచున్నారని ప్రచురిస్తే, అది కూడా నాకు తెలియదు, సాక్షులు బషీరా మరియు ముంతాజ్ సంఘటన జరిగిన తర్వాత, నిందితురాలు ఇంటి నుంచి పారిపోయినదని తెలిపిరి. దినకరన్ మరియు దినమలర్ వార్తా పత్రికల సర్కులేషన్ లో ఒక వేళ సంఘటన ముగిసిన తర్వాత బిడ్డ యొక్క తల్లి బిడ్డ ప్రక్కనే పడుకొనవున్నదని తెలిపిరే, అది నాకు తెలియదు. బిడ్డ చనిపోయిన తర్వాత నిందితురాలు ఇంటి నుండి పారిపోయినదని, కానీ నిందితురాలు చనిపోయిన బిడ్డ దగ్గరే పడివున్నదని మేము తప్పుడు వార్తను ప్రచురించితిమని ఒక వేళ అంటే అది సరికాదు. సాక్షులు బషీరా, ముంతాజ్ మరియు ఆశా బేగమ్ నా విచారణలో బిడ్డ చనిపోయివుండుట చూచితిమని చెప్పేరంటే, అది అబద్ధము. తేదీ 20.06.2007 నాడే, నిందితురాలు ఆమె ఆడ శిశువును సాక్షియైన బషీరా వద్ద వదలి, అదే రోజు కొలక్కుడి గ్రామమునకు వెళ్ళినదని చెప్పుట సరి కాదు . తేదీ 21.06.2007 నాడు కొల్లక్కుడి గ్రామములొ వున్న నిందితురాలికి ఆమె బిడ్డ చనిపోయిన వార్త తెలిసి బస్సులో పెరంబలూర్ వచ్చి, బస్సు దిగిన వెంటనే నేను ఆమెను అరెస్టు చేసితినని చెప్పుట అబద్ధము."

5.9 pw-14 డి.శివ సుబ్ర మణియన్ పోలీస్ అధికారి, తరువాతి భాగము పరిశోధన జరిపి, వేరే సాక్షుల వాంగ్మూలములను రికార్డు చేసి, నేరా రోపణ పత్రము (చార్జ్ షీట్ ) ను దాఖలు చేసెను. ప్రస్తుత సందర్భమునకు పరిశోధనలు భాగమైన, ఫోటోగ్రాఫర్ మరియు ప్రామాణిక సాక్షుల సాక్ష్యములను గూర్చి మేము విస్తృతముగా పరిశీలించనక్కరలేదు.

5.10 అయితే, pw-6 జమాల్ మహమ్మద్ అప్పీలు దారుని తండ్రి యొక్క సాక్షము ప్రస్తుత కేసుకు సంబంధితముగానున్నది. ప్రత్యేకించి, ప్రాసిక్యూషన్ వారి కథనమును సమర్థించకుండా అప్పీలుదారు మనవి చేసిన ఎలిబిని ఒప్పుకొనుచు అతడు తేదీ: 20.06.2007 బిడ్డను pw - 1 వద్ద విడిచిపెట్టి అప్పీలుదారుని అతని కొలుక్కుడి గ్రామమునకు తీసికొని వెళ్లనని, మరియు బిడ్డ చనిపోయినదని విని, అప్పీలుదారునితో కలిసి పెరంబలూర్ కు వచ్చెనని, ఆ సమయములో బస్ స్టాండ్ లో అప్పీలు దారుని అరెస్టు చేసిరని చెప్పెను. ఈ సాక్షిని ప్రతికూల సాక్షిగా చూచిరి మరియు అతని క్రాస్ ఎగ్జామినేషన్ చేయుటకు ప్రాసిక్యూషన్ వారికి అనుమతి లభించెను. అతడు డిఫెన్స్ వారిచే ఎలాగూ క్రాస్ ఎగ్జామిన్ చేయబడలేదు. సాక్షి యొక్క వాంగ్మూలములోని సంబంధిత భాగము ఉపయోగకరముగా క్రింద ఇవ్వబడెను:-

".....తేదీ 16.06.2007 నాడు విదేశము నుండి వచ్చిన షమ్ సుద్దిన్ ఫోన్లో మాట్లాడితిని. అతడు నన్ను సోమవారము రమ్మనెను. తేదీ 18 నాడు నా కుమార్తె నిందితురాలితో మరియు మనవరాలు ఫర్హానాను తీసికొని శంషాబాద్ లో గల అతని ఇంటికి వెళ్ళితిని. ఒక వేళ నేను విద్యనిమిత్తము బిడ్డను పెరంబలూర్ లో వదిలి వెళితే, బిడ్డ వారి రక్షణ లో వుంటే, అబ్దుల్ రహీమ్

డబ్బు పంపుచుండును, అని నేను షమ్ సుద్దిన్ తో అనగా, అతడు ఆ విషయమును అతని తల్లితో చెప్పమనెను. నేను అక్కడకు వెళ్ళి ఆమెతో చెప్పితిని. ఆమె ఆ విషయాన్ని ఆమె కుమార్తె ముంతాజ్ తో చెప్పమనెను. ఈ విధంగా నేను మూడు రోజులు చెప్పితిని, వారు సరిగా స్పందించ లేదు. నేను గ్రామానికి వెళ్ళుటకు సిద్ద పడుచుండగా, మా అల్లుని తల్లి ఆమె మనవరాలు ఫర్ హానాను మాత్రము విడిచి పెట్టి నా కుమార్తెను నాతో తీసికొని వెళ్ళమని చెప్పెను. 20వ తేదీ బుద్దవారము సాయంత్రము 6:00 గంటలకు నా కుమార్తె నాక్కడనే తీసుకొని కొలక్కుడి గ్రామమునకు వెళ్ళితిని. మరుసటి రోజు సమాచారము వచ్చెను. మేము పెరంబల్లూర్ కు వచ్చితిమి. నా కుమార్తెను అరెస్ట్ చేసిరి. నా అల్లుడు అబ్దుల్ రహీమ్ తగినంత డబ్బును పంపుట లేదు. ఈ పరిస్థితులలో ప్రాసిక్యూషన్ వారు ఈ సాక్షిని ప్రతికూల సాక్షిగా చూచిరి మరియు క్రాస్ ఎగ్జామిన్ చేయుటకు అనుమతి కోరగా, క్రాస్ ఎగ్జామిన్ చేయుటకు అనుమతి లభించెను.

ప్రాసిక్యూషన్ వారి తరపున చేయబడిన క్రాస్ ఎగ్జామినేషన్ :- అబ్దుల్ రహీమ్ సరిగా పంపనందున మేము అతని బిడ్డను పెరంబలూర్ లో దిగబెట్టితిమి. పెరంబలూర్ వెళ్ళమని మాతో ఎవరు చెప్పలేదు. మా అంతట మేము కుటుంబములో పెద్ద కొడుకైన షమ్ సుద్ధీన్ వద్దకు వెళ్ళితిమి. పెరంబలూర్ లో ఎవరు సరిగా స్పందించనందున మేము బిడ్డను తిరిగి కొలక్కుడికి తీసుకొని వెళ్లే ప్రయత్నము చేయలేదు. మా అల్లుని తల్లి బిడ్డను వదిలి పెట్టి వెళ్ళమని చెప్పనందున, మేము బిడ్డను వదిలి పెట్టి అక్కడి నుండి వెళ్ళిపోయితిమి. ముందు నేను విదేశములో పని చేయుచుంటిని. ప్రస్తుతం కోళ్ళ షాపుల వ్యాపారము చేయుచున్నాను.

నేను పోలీసు విచారణలో నా కుమార్తె నిందితురాలు తన అత్త గారి ఇంటికి మరియు హాస్పిటల్ కు వెళ్ళు చుండెననీ , తప్పు మార్గములో వెళ్ళుచున్నదనీ చెప్పితినని అంటే అది నిజము కాదు పోలీసు అధికారులు నన్ను విచారించ లేదు. నిందితురాలు నా ఇంట్లో సరిగా వుండుట లేదనియూ నిందితురాలి ప్రవర్తన మంచిది కాదనియు ఒక వేళ అది వెల్లడి చేస్తే, నా కుటుంబ పరువు పోతుందని అందువలన నేను వెల్లడి చేయలేదని ఒక వేళఅంటే అది నిజము కాదు. ఈ విషయాలన్నీ నా అల్లుడికి తెలిసి, నాకు ఫోన్ చేసి సాక్షి బషీరా ఇంట్లో నిందితురాలిని ఆమె బిడ్డను విడిచిపెట్టమని చెప్పినదని నేను పోలీస్ విచారణ లో చెప్పితినని అనుకుంటే అది నిజము కాదు. దాని తర్వాత నేను నిందితురాలిని, ఆమె బిడ్డను తీసుకొని సాక్షి బషిరా ఇంట్లో విడిచిపెట్టినానని పోలీసు విచారణలో తెలిపితిన్నది నిజము కాదు, నేను వారిని విడిచి పెట్టి, పెరంబలూర్ వదిలి వెళ్ళుచుండగా నిందితురాలు నాతో ఆమె పెరంబలూర్ లో ఉండలేనని, ఆమె త్వరలోనే నా దగ్గరకు వస్తానని చెప్పేననీ, కానీ నిందితురాలి భర్త చెప్పినట్లుగా చేయమని ఆమెకు సలహా ఇచ్చి అక్కడ నుండి వెళ్ళిపోయానని పోలీసు విచారణలో నేను చెప్పితిని అన్నది అంత అబద్ధము. మరుసటి రోజు ఫోన్ ద్వారా నా కుమార్తె -నిందితురాలు నా మనవరాలు ఫర్హానాను చంపినదని తెలుసుకొని, పెరంబలూర్ వెళ్ళి చనిపోయిన నా మనవరాలిని చూచితిననీ మరియు నిందితురాలు పారిపోయేననీ పోలీసు విచారణలో తెలిపితినని అంటే అది అంతా అబద్దము, నిందితురాలు తన ఇష్టానుసారముగా పెరంబలూర్ లో జీవించలేదుగనుక, నిందితురాలు బిడ్డను చంపినదని నేను పోలీసు విచారణలో తెలిపిటినంటే అది అబద్ధము, నిందితురాలు నా కుమార్తె కనుక నేను తప్పుడు సాక్ష్యము చెప్పుచున్నానని అంటే అది అబద్దము."

5.11 సివిల్ ప్రాసీజర్ , 1973 లోని సెక్షన్ 313 కింద చేసిన విచారణలో అప్పీలుదారు తనకు వ్యతిరేకముగా చెప్పబడిన ఆరోపణలన్నిటిని, నిరాకరిస్తూ అవి తప్పుడు ఆరోపణలని పేర్కొనెను.

6. పైన తెల్పిన రికార్డు అంశములతో ట్రయల్ కోర్టు కక్షిదారుల వాదనలు విని కేసును తీర్మానించుటకు ముందంజ వేసి, తేదీ: 15.10.2009 నాడు తీర్పు మరియు ఉత్తర్వును వెలువరించెను.

6.1 pw-1 నుండి pw-3 వరకు ఉన్న సాక్షులు మధ్య బంధుత్వమున్నప్పటికి, pw-4 మరియు pw-5 స్వతంత్ర సాక్షులుగా వున్నారనీ, వారు బిడ్డను నిందితురాలు-అప్పీలు దారు కలిసి వుండగా చూచిరనీ వారికి అప్పీలుదారుకు వ్యతిరేకముగా వాంగ్మూలమిచ్చుటకు అవసరములేదని ట్రయల్ కోర్టు తీర్మానించెను. Pw-1 యొక్క సాక్షమును కొద్ది వైవిధ్యాల కారణముగా త్రోసిపుచ్చకూడదనీ, ఆమె తన వయసును బట్టి కొన్ని మిగితా విషయాలను బట్టి ఆమె కొన్ని వివరములు గుర్తు పెట్టుకొనలేక పోయేననీ కూడా ట్రయల్ కోర్టు తీర్మానించెను. Pw-6 ప్రతికూల సాక్షి యొక్క వాంగ్మూలమును ట్రయల్ కోర్టు సుచించెను. Pw-6 అప్పీలుదారు బస్ స్టాండ్ వద్ద అరెస్ట్ చేయబడెనని ఒప్పుకొనెనని మరియు స్వతంత్ర సాక్షు లిద్దరు సంఘటన స్థలములో చూచిననూ అప్పీలుదారు తన ఎలిబి నీ రుజువు చేసికొనే బాధ్యతను నెరవేర్చలేదనీ కూడా ట్రయల్ కోర్టు తీర్మానించెను. వైద్యులు నిర్ధారించిన చావుకు గల కారణముతో మౌఖిక సాక్షము అనుగుణముగానున్నదని ట్రయల్ కోర్టు అభిప్రాయపడెను.

6.2 అప్పీలుదారుని బాధిత బిడ్డతో చివరి సారిగా చూచిరని pw-1 నుండి pw-5 వరకు గల వారి సాక్ష్యము ప్రకారము స్థిరపరచబడెను. సంబంధిత పరిస్థితుల తీవ్రమైన ఎవిడెన్స్ యొక్క ప్రాధాన్యతను ట్రయల్ కోర్టు ప్రత్యేకముగా ఎత్తి చూపెను మరియు ప్రాసిక్యూషన్ వారు అప్పీలుదారు బాధిత బిడ్డ యొక్క హత్య చేసినందున నేరము చేసెనని సహేతుకమైన అనుమానమునకు అతీతముగా రుజువు చేసి వారి బాధ్యతను నిర్వర్తించిరని ట్రయల్ కోర్టు తీర్మానించెను. ట్రయల్ కోర్టు తన నిర్ణయమును ఈ క్రింది విధముగా పొందుపరచెను:-

“38. మా ముందున్న కేసులో నిందితురాలు అవసరాన్నిమించిన డబ్బుతో స్వతంత్రముగా భోగాపురిలైన జీవితము గడుపుచూ, తన కుమార్తి చదువునిమిత్తము pw-1 తో కలిసి వుండుటకు ఇష్టపడక, బిడ్డ తనకి జన్మనించెనని పరిగణించక, తను చేసే పని బిడ్డ చావుకు కారణమగునని తెలిసీ, ఉద్దేశపూర్వకంగా తేదీ 21.06.2007 నాడు ఉదయము 8:00 గంటలకు pw-1 ఇంటిలో లేని సమయములో ఆమె చీరకొంగు మెలితిప్పి ఆమె 6 సంవత్సరాల కుమార్తి ఫర్హాన నిద్రించుచున్నప్పుడు మెడచుట్టు ఉరి బిగించగా థైరాయిడ్ కార్టిలేజ్ ఎముక విరిగినందున చావు సంభవించెను. నేరమును రుజువు చేయుటకు, ప్రాసిక్యూషన్ వారు బలమైన మౌఖిక మరియు డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ను ఒక గొలుసు మాదిరిగా కూర్చిరి.”

6.3 ఆ ప్రకారముగా, అప్పీలుదారు ఐ పి సి లోని సెక్షన్ 302 కింద నేరము చేసెనని ట్రయల్ కోర్టు తీర్మానించి, ఇంతకు ముందు తెలిపినట్లుగా శిక్ష విధించిరి.

7. అప్పీలుదారు ట్రయల్ కోర్టు వారి తీర్పును మద్రాసు హై కోర్టులో క్రిమినల్ అప్పీల్ నెం.1/2010 కేసు వేసి, సవాలు చేయగా, తేదీ 9.03.2010 నాటి ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వు ద్వారా కొట్టి వేయబడెను.

7.1 pw-1 ఇచ్చిన వాంగ్మూలములో కొన్ని అనుగుణముగా లేవన్న వాదనలతో హైకోర్టు ఏకీభవించుచూ సంఘటన జరిగిన సమయానికి బిడ్డ అప్పీలుదారు వద్దనే విడవబడెనా అన్న ఒకే విషయాన్ని పరిశీలించవలెనని అభిప్రాయపడెను మరియు రికార్డులోగా ఎవిడెన్స్ ను సవిస్తరముగా పరీక్షించి, అప్పీలుదారు చనిపోయిన బిడ్డతో వుండుట చివరిసారిగా చూచిరనే ట్రయల్ కోర్టు వారి తీర్మానమును స్థిరపరచిరి. కాబట్టి, చావు ఏ విధముగా చావు సంభవించెనో వివరించే బాధ్యత అప్పీలుదారుపైనున్నదని ఉన్నత న్యాయస్థానము పరిశీలించెను. పిడబ్ల్యు-4 మరియు పిడబ్ల్యు-5 స్వతంత్ర సాక్షులనియూ, వారిరువురూ తేదీ 21.06.2007 నాడు ఘటనా స్థలములో అప్పీలుదారుని చూచినట్లు సాక్ష్యమిచ్చిరనియూ, ఆమె చనిపోయిన బిడ్డతో వుండగా చూచిన రోజే, ఆమెను అరెస్ట్ చేసిరనియూ మరియు సంఘటన జరిగినపుడు ఆమె ఒక్కతే బిడ్డతోనున్నదనియూ కాబట్టి ఎలిబి గూర్చిన మనవి చెల్లదనీ ఉన్నత న్యాయస్థానము తీర్మానించెను.

ఉన్నత న్యాయస్థానము ఇతర విషయాలతో పాటు ఈ క్రింది విధముగా తీర్మానించెను:-

“ పిడబ్ల్యు-1 చెప్పిన దానిని బట్టి, ఆమె ఇంటి నుండి వెళ్లునపుడు అప్పీలుదారు బిడ్డకు ఉరి బిగించుచుండగా చూచెనని తెలిపెననీ, కానీ ఆ విషయము 161 స్టేట్ మెంట్ లో లేదని న్యాయవాది ఈ కోర్టు దృష్టికి తీసుకొని వచ్చెను. ఆమె ఫిర్యాదు EX-P1 ఇచ్చినపుడు ఆమె నిందితురాలు/అప్పీలుదారు బిడ్డకు ఉరి వేయుచుండగా నిజముగా చూచితినని చెప్పెను. కానీ, అది 161 స్టేట్ మెంట్ లో కనపడలేదు. అయినప్పటికీ, పిడబ్ల్యు-1 సంఘటన సమయములో బిడ్డను తల్లి/అప్పీలుదారు వద్ద వదలి వెళ్ళగా, పిడబ్ల్యు-1 తిరిగి వచ్చి బిడ్డ మృతదేహమును మాత్రమే చూచెను. సంఘటన సమయములో అప్పీలుదారు ఒక్కతే బిడ్డతో కలిసి వున్నది. ఈ ఒక్క విషయమే ఈ దశలో పరిగణించవలసి వున్నది. అందువలన చావు ఎలా సంభవించినదన్న విషయాన్ని అప్పీలుదారు వివరించవలసి ఉంది. ప్రస్తుత కేసులో, ఉరి బిగించుట వలన ఊపిరాడక

బిడ్డ చనిపోయెనని ప్రాసిక్యూషన్ వారు రుజువు చేసిరి. అట్లయితే, తల్లి/అప్పీలుదారు చావు ఎలా సంభవించెనో వివరణ ఇవ్వవలసి వుంది."

"14. ట్రయల్ కోర్టులో మరియు అదే విధముగా ఈ కోర్టులో కూడా మనవి చేసినదేమంటే, ఆ సంబంధిత సమయములో నిందితురాలు అక్కడ లేదని, బిడ్డను పిడబ్ల్యు-1 కు అప్పజెప్పి ఆమె ఆ స్థలమును విడిచి వెళ్ళెనని డిఫెన్స్ వారు మనవి చేసెను. ఒక దాని కంటే ఎక్కువ కారణాల వలన కోర్టు డిఫెన్స్ వారి వాదనతో అంగీకరించలేమనిరి. అది ఒక తప్పుడు మనవి. మొదటిగా, పొరుగువారైన పిడబ్ల్యు 4 మరియు 5 స్వతంత్ర సాక్షులు. తేదీ 21.06.2007 ఉదయము నిందితురాలు సంఘటనా స్థలములోనే ఉన్నదని పిడబ్ల్యు 4 మరియు పిడబ్ల్యు 5 చెప్పిరి. రెండవదిగా, పోలీస్ వారు చెప్పిన ప్రకారము అదే రోజు ఆమెను అరెస్ట్ చేసి కోర్టులో హాజరి పర్చిరి. సంఘటన ఉదయము 08.00 గంటలకు జరిగినది. కేసు 09.00 గంటలకు నమోదు చేయబడెను. మరియు ఎఫ్ఐఆర్ ను అదే రోజు కోర్టులో దాఖలు చేసిరి. మూడవదిగా, సంఘటనా స్థలములో, సంఘటన జరిగిన సమయములో నిందితురాలు మాత్రమే బిడ్డతో ఉన్నదనీ కాబట్టి సంఘటన ఏ విధముగా జరిగినదో నిందితురాలు వివరించవలసి ఉన్నది. కానీ ఆమె వివరణ ఇవ్వలేదు. ఈ పరిస్థితులలో, నిందితురాలు తప్ప వేరెవ్వరూ బిడ్డను హత్య చేసి ఉండరని, ప్రాసిక్యూషన్ వారు వారి కేసును స్పష్టముగా రుజువు చేసిరి."

7.2. పైన తెలిపిన వాటి దృష్ట్యా, మరియు అన్ని విషయములు పరిగణనలోనికి తీసుకొని, ఉన్నత న్యాయస్థానము ట్రయల్ కోర్టు వారి తీర్పును ఆమోదించి, అప్పీలును కొట్టివేసిరి.

8. పైన తెలిపిన తీర్పు మరియు ఉత్తర్వుకు వ్యతిరేకముగా, అప్పీలుదారు తరపు న్యాయవాది వివిధ వాదనలను ముఖ్యముగా ప్రాసిక్యూషన్ వారి కేసులోని ప్రశ్నార్థక పరిశీలనలో కనిపించే అనేక విరుద్ధమైన సంగతులకు వ్యతిరేకముగా వాదించెను;

అవి:- అప్పీలుదారు భర్తకు మరియు పిడబ్ల్యు 1 నుండి పిడబ్ల్యు 3 కి మధ్య సత్సంబంధాలు లేకపోవుట వలన వారు అప్పీలుదారుకు వ్యతిరేకముగా వాంగ్మూలము ఇచ్చివుండవచ్చును.

ముఖ్యముగా పిడబ్ల్యు-6 జమాల్ మహ్మద్ యొక్క సాక్ష్యమును సూచించి అప్పీలు దారు ఎలిబి

గూర్చి పరిశీలిస్తే, అప్పీలుదారు తన స్వంత బిడ్డను చంపుకొనుటకు ఎలాంటి ఉద్దేశము కనిపించదు.

8.1. ఫిర్యాదులోని విషయాల గూర్చి విస్తారమైన సూచన చేస్తూ న్యాయవాది ఫిర్యాదులో వ్రాసిన దానిలో చాలా విరుద్ధమైనవి కలవనియూ, దాని నుండే పిడబ్ల్యు-1 వాంగ్మూలములో కూడా విరుద్ధమైనవి కలవని వాదించెను. ముఖ్యముగా, ఫిర్యాది ఇడ్లీ కొనుటకు ఇంటి నుండి డబ్బులు

తీసుకోకుండా వెళ్ళినట్లు ఫిర్యాదులో చెప్పెను. కానీ, ఆమె వాంగ్మూలములో అప్పీలుదారు ఆమెకు 100 రూపాయలు ఇచ్చి ఇడ్లీ తెమ్మని చెప్పెనని తెల్పెను. పిడబ్ల్యు-1 ఫిర్యాదులో, అప్పీలుదారు సంఘటనా స్థలము నుండి పారిపోయెనని చెప్పెను. కానీ ఆమె వాంగ్మూలములో అప్పీలుదారును పోలీసు స్టేషన్ కు తీసుకెళ్ళిరని చెప్పెను. పిడబ్ల్యు-1 ఇంటికి చేరుకున్న తర్వాత చూచిన, చేసిన మిగతా విరుద్దమైనవి కూడా సూచించబడెను.

8.2. సాక్షుల వాంగ్మూలములో విడిచిపెట్టిన సంగతుల గూర్చి కూడా న్యాయవాది సూచించెను. అదేదనగా, అప్పీలుదారు తన చీరను మెలిపెట్టి బిడ్డ యొక్క మెడ చుట్టూ వేసి, నొక్కి బిడ్డకు ఉరి వేసెనన్న విషయము వదిలిపెట్టెను. మరియు వారు చెప్పినది శవ పరీక్షకు విరుద్ధముగానున్నది.

8.3. న్యాయవాది ఈ విధముగా వాదించెను. అప్పీలుదారుని బస్ స్టాండ్ లో అదుపులోనికి తీసుకొనిరన్న సిద్ధాంతానికి అంతిమ రుజువేమీ లేదనెను. పిడబ్ల్యు-6 జమాల్ మహమ్మద్ సాక్ష్యముపై ఆధారపడి చెప్పినదేమనగా, బిడ్డ చనిపోయెనన్న వార్త వినిన తరువాత ఆమె పెరంబలూర్ కు వచ్చినప్పుడు ఆమెను అరెస్ట్ చేసిరని వాదించెను. మరియు, పిడబ్ల్యు-6 సాక్ష్యము ప్రకారము అప్పీలుదారు ఎలిబి గూర్చి చెప్పినది స్పష్టముగా రికార్డులో స్థిరపర్చబడెననీ, మరియు నేపథ్య వాస్తవాలు పరికిస్తే, ముఖ్యముగా అప్పీలుదారుకు ఆమె అత్త మరియు ఆమె భర్త తరపు మిగతా బంధువుల మధ్య బాధాకరమైన సంబంధమున్నదనీ, అప్పీలుదారు వేడుకొనిన ఎలిబి మరియు పిడబ్ల్యు-6 సాక్ష్యములో చెప్పినట్లుగా అతడు మరియు అప్పీలుదారు పిడబ్ల్యు-1 మరియు ఆమె బంధువుల వద్ద బిడ్డను వదలివెళ్ళిరని చెప్పిన సంగతిని మరిచిపోరాదని వాదించెను.

11. గమనించిన రీతిగా, ట్రయల్ కోర్టు మరియు ఉన్నత న్యాయస్థానము ఏక రీతిగా ఈ కేసులోని పరిశీలనలను రికార్డు చేసి ప్రాసిక్యూషన్ వారు అప్పీలుదారు తన కుమార్తె యొక్క హత్య నేరములో నిందితురాలిని ఒకే నిర్ణయానికి వచ్చుటకు వరుస పరిస్థితులనే విజయవంతముగా కూర్చి స్థిరపరచి అప్పీలుదారుకు శిక్ష విధించుటకు దారితీసిన ఏకీకృత పరిశీలనాలను ఈ అప్పీల్లో సవాలు చేస్తూ మొత్తము ఎవిడెన్స్ ను తిరిగి పరిశీలించాలని ఆహ్వానిస్తున్నట్లుగా వుంది. ఒక అప్పీల్ లోని అంశములు భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 136 కింద పరీక్షించునపుడు చాలా

తీర్పులలో కొలమానములు పొందుపర్చి యినప్పటికీ ఈ కేసులోని వాదనల దృష్యా పప్పు వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తర్ ప్రదేశ్ 2022 10 ఎస్ సి సి 321 కేసులోని పరిశీలనలను మరల చెప్పదగును దానిలో భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 136 మరియు సుప్రీం కోర్టు క్రిమినల్ అప్పీలేట్ పరిధి విస్తరణ చట్టము 1970 మరియు సంబంధిత తీర్పుల గూర్చి సమగ్రమైన సూచనల పరంగా ఈ కోర్టు రెగ్యులర్ అప్పీల్ పరిధి మరియు స్పెషల్ లీవ్ ద్వారా దాఖలైన అప్పీల్ పరిధి మధ్యగల సున్నిత భేధమునుఈ క్రింద పొందుపర్చేను.

“ 71... అటువంటి అప్పీల్ స్పెషల్ లీవ్ ద్వారా వేసినది , దీనిలో ట్రయల్ కోర్టు మరియు హై కోర్టు ఎవిడెన్స్ పరిశీలించి ఏ వాస్తవాలను ఏకీకృతముగా పరిశీలించిరో, దానిలోని ప్రతి ఒక్క వాస్తవము గూర్చిన నిర్ణయనును తిరిగి పరిశీలించారు, మరియు అట్టి అప్పీలు లోని ఎవిడెన్స్ ను వేరే ఫోరమ్ కొరకు పరిశీలించినట్లుగా చేయుట జరగదు ఒక వేళ ట్రయల్ కోర్టు మరియు హై కోర్టు వారు చేసిన సమీకృతము చట్టరీత్యా తప్పు లేక విధానలోపము ఎవిడెన్స్ ను తప్పుగా అనుకోనినా లేక జుడీషియల్ ప్రాసెస్ యొక్క నిభంధనలను పాటించక పోవుటచే భారీ దురభిమానము లేక అన్యాయమునకు దారితీస్తే ఈ కోర్టు ఉపయుక్తమైన కేసులలో భారీ అన్యాయము జరుగకుండా నిరోధించుటకు జోక్యము చేసుకొనును కానీ అరుదైన కేసులలోనూ మరియు మినహాయిపు పొందిన కేసుల్లో చట్టవిరుద్ధతను ప్రత్యక్షపరచినపుడు మాత్రమే ఆ విధానము వర్తించును . సంక్షిప్తముగా చెప్పాలంటే ఇది క్రమబద్ధమైన అప్పీల్ కాదు పూర్తిగా ఎవిడెన్స్ ని పరిశీలించి దానిపై ఆధారపడి వాస్తవాల పరంగా జారీ చేసిన ఏకీకృత నిర్ణయములో జోక్యము చేసికొనదు. అయినా, ఈ కోర్టు ఎవిడెన్స్ ను తిరిగి పరిశీలించి ట్రయల్ కోర్టు వారి

నిర్ణయమును ఉన్నత న్యాయస్థానము వారు ఆమోదించినట్టి నిర్ణయము గూర్చి భిన్నాభిప్రాయమును వ్యక్తము చేయునని ఆనుకొనుట."ఈ అప్పీళ్ళు పరిధిలో లేదు"

11.1 ఈ ప్రతిపాదనను మేకల శివయ్య వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ 2022 8 ఎస్ సి సి 213 కేసులో మరలా ఈ క్రింద విధముగా ఉపయోగించిరి:

" ఆర్టికల్ 136 కు విస్తృతమైన పదములు మరియు అధికారములు ఇవ్వబడెను అట్టి ఆర్టికల్ కి సాంకేతిక అవరోధములతో కంచె వేయబడలేదని న్యాయ నిర్ణయ తీర్మానము ద్వారా సరిగా స్థిరపరచ బడెను ఎంతైనాఇట్టి మితిమీరిన అసాధారణ అధికారము మితముగాను న్యాయమును ప్రోత్సహించుటకు మాత్రమే ఉపయోగించవలేను . ఆ విధముగా అప్పీల్ లోని తీర్పు భ్రమగానూ లేక ఎవిడెన్స్ ను తప్పుగా చదివి తద్వారా మెటీరియల్ ఎవిడెన్స్ ను అలక్ష్యము చేయుట వలన గొప్ప న్యాయ విఘాతముకు అస్కారమైనపుడు, ఆ పరిస్థితిలో ఈ కోర్టుకున్నది అధికారము మాత్రమే కాదు కానీ న్యాయమును పెంపొందించుటకు జోక్యము చేసుకొనే మంచి అవకాశముగా నున్నది.

16. ట్రయల్ కోర్టు మరియు హై కోర్టు ద్వారా వాస్తవాలను కనుగొన్న తర్వాత ఇచ్చిన ఏకీకృత నిర్ణయము సరియైనదో కాదో అని పరిక్షించుటకు ఎవిడెన్స్ ను తిరిగి పరిశీలించుట ఈ కోర్టు విధానము కాదు . అరుదైన ప్రత్యేకమైన కేసులలో కొంత చట్టవిరుద్ధతను ప్రత్యక్షముగా చూపినపుడు లేక తప్పుగా చదువుట లేక మెటీరియల్ ఎవిడెన్స్ ను అలక్ష్యము చేయుట ద్వారా

చాలా పెద్ద న్యాయ విఘాతము జరిగినపుడు మాత్రమే అట్టి వాస్తవాల పరిశీలనలో జోక్యము చేసుకొనును."

12. ప్రాసిక్యూషన్ కేసులో చాలా తప్పిదములు మరియు లోపమున్నవని అప్పీలుదారు తరపు న్యాయవాది ప్రయాసపడి వాదించెను. ముఖ్యముగా సాక్షుల మాటలలో చాలా వైరుధ్యములు తప్పులున్నావని పేర్కొనేను. అప్పీలుదారు యొక్క నేరమును కనుగొనుటకు ఆధారపడిన అంశములలో పరిస్థితుల మధ్య సంబంధము లభ్యము కాలేదు. అట్టి వాదనలను పరిశీలించునపుడు ఈ కేసుకు వర్తింప చేయగల ప్రాధమిక సూత్రములను సంబంధిత తీర్పులను యధాతధ దృష్యా౦తమును(సైటేషన్) ఉపయోగకరముగా తీసుకొనేదము.

12.1. పరిస్థితుల దృష్ట్యా సాక్ష్యముపై ఆధారపడిన కేసును రుజువు చేయునపుడు శరద్ బిర్ధిచంద్ సర్దా(పైన పేర్కొన్న) కేసులో తెల్పిన సూత్రములు ప్రతిపాదనలు కోర్టులకు మార్గదర్శక వెలుగుగావున్నవి. అందులోఈ కోర్టు ప్రఖ్యాత కేసైన హనుమంత్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మధ్య ప్రదేశ్ ఎఐఆర్ 1952 ఎస్ సి 343 ను సూచించుచూ పరిస్థితుల దృష్ట్యా సాక్ష్యముపై ఆధారపడి ఒక కేసును రుజువు చేయుటకు ఐదు సువర్ణ సూత్రములను ఈ క్రింది విధములుగా ఏర్పరచితిమి:

"152 హనుమంత్ కేసులో మహాజన్ న్యాయమూర్తి గారు మార్గదర్శకము చేసిన కొంత భాగమును రాబట్టుట ఉపయోగకరముగా నుండును:

" ఎవిడెన్స్ పరిస్థితుల దృష్ట్యా వున్నప్పుడు అట్టి కేసులలో మొదటి సారే నేరమును చూపించి పూర్తిగా నిరూపించవలెనని గుర్తించుకొనుట మంచిది, మరియు కేసులోని అన్ని వాస్తవములు

స్థిరపరచబడి నింధితురాలి ఊహాజనిత నేరముకు అనుగుణముగా నుండవలెను. మరియు పరిస్థితు; తుది నిర్ణయ అభిప్రాయమునకు ఒప్పించబడి నిరూపించదగిన ఒక్క ప్రతిపాదన తప్ప ప్రతీ ఊహాజనిత మైన వాటిని త్రోసిపుచ్చవలెను. వేరే విధంగా చెప్పాలంటే వరుస సాక్ష్యమునే పూర్తి చేయబడి తుది నిర్ణయానికి వచ్చుటకు సహేతుకమైన ఏ సందర్భమును విడిచిపెట్టకుండా అట్టి నిర్ణయము నిందితురాలి అమాయకత్వముకు అనుగుణముగా నుండి పూర్తి మానవ సంభావ్య్తతో అట్టి పని నిందితురాలు చేయబదినదేనని చూపించగలగాలి."

153. ఈ నిర్ణయము యొక్క తీక్షణ విశ్లేషణ వలన నిందితురాలుకు వ్యతిరెకముగా కేసు పూర్తిగా రుజువు చేయుటకు, ముందుగా ఈ క్రింద షరతులు నెరవేర్చవలెను.

1) ఎటువంటిపరిస్థితుల నుండి అంతిమముగా నేర నిర్ణయము జరిగినదో దానిని పూర్తిగా స్థిరపర్చవలేను సంబంధితపరిస్థితులు "తప్పక మరియు రూఢీగా" స్థిరపర్చవలెను మరియు " "ఒకవేళ" స్థిరపర్చవలెనని కాదని ఈ కోర్టు సూచించెనని గమనించాలి. ఒక వేళరుజువు చేయాలి మరియు రూఢిగా రుజువు చేయబడాలి. ఈ రెండింటి మధ్య వ్యాకరణ పరముగానూ మరియు చట్టబడ్డముగానూ తేడా వున్నదని శివాజి సాహెబ్ రావ్ బోడాడే వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో ఈ కోర్టు తీర్మానించేను మరియు పరిశీలనలు చేయబడెను.

" ఒక కోర్టు నిందితురాలికి శిక్ష విధించునపుడు నిందితురాలు "తప్పక నేరము చేసివుండవలెను అంతేగానీ, ఊరికే ఒక వేళనేరము చేసివుండెను" అన్నది కాదు. ఖచ్చితముగా ఇది ప్రాధమిక

సూత్రము మరియు ఒక వేళ మరియు తప్పసరిగా అను వాటి మధ్య చాలా మానసిక దూరమున్నది. అది అస్పష్టమైన ఊహలనుండి ఖచ్చితమైన ముగింపులను వేరుచేయును.

2) అట్లు స్థిరపర్చిన వాస్తవములు నిందితురాలి ఊహాజనిత నేరమునకు అనుగుణముగా నుండవలెను. అనగా, నిందితురాలు నేరస్థురాలని తప్ప మరే ఇతర ఊహాజనితమైన విషయాల గూర్చిన వివరణ కాకూడదు.

3)పరిస్థితులు ముగింపు స్వభామును వైఖరిని ప్రతిబింబించాలి.

4) నిరూపించవలసిన విషయము తప్ప, ప్రతి ఒక్క ఊహాజనితమైన దానిని తొలగించవలెను.

5) అప్పీలుదారు యొక్కఅమాయకత్వమునకు అనుగుణముగా నుండి ఎటువంటి హేతుబద్దమైన కారణమును వదలకుండా వరుస ఎవిడెన్స్ లను పూరించవలెను. మరియు నిందితురాలు పూర్తి మానవ సంభావ్యతతో నేరము చేసేనాని నిరూపించాలి.

154. పరిస్థితుల పరముగా ఒక కేసును నిరూపించుటకు ఈ ఐదు సువర్ణ సూత్రములు పంచశీల్ గా రూపొందించేనని చెప్పవచ్చును.

155. పరిస్థితుల పరమైన ఎవిడెన్స్ పై ఆధారపడి ఒక క్రిమినల్ కేసును నిరూపించే విధానములో నేరమూల్యంశము మరుగైనపుడు అట్టి దానిని రుజువు చేయుటకు కింగ్ వర్సెస్ హ్యారి కేసులో [1952 ఎన్జెడ్ఎల్ఆర్111] గ్రేస్సోన్ న్యాయమూర్తి మార్గదర్శకమునూ రూపొందించెను. (మరియు మరి ముగ్గురు న్యాయమూర్తులు దానికి సమ్మతించిరి.

“ అతనిని శిక్షించే ముందు అట్టి పరిస్థితులు నైతికముగా నేరము తప్పక జరిగినదనీ మరియు సహేతుకమైన అనుమానమునకు తావివ్వకుండా మరణము సంభవించేనని రుజువు చేయాలి. అట్టి పరిస్థితుల పరమైన ఎవిడెన్స్ చాలా తీవ్రమైనదిగా బలవంతమైనదిగానూ జ్యూరీని ఒప్పించగలది గానూ వుండవలెను మరియు ఊహాజనిత కారణము పై కాకుండా హత్యకు సంబంధించిన వాస్తవాలపై లెక్కించవలెను.

156. “ నైతుకముగా తప్పనిసరి” అనుభావమునకు “అట్టి పరిస్థితులు నేరమును తప్పని సరిగా చేయించును. అని లార్డ్ గొద్దర్డ్స్ స్వల్పముగా సవరణ చేసెను.

157. క్రిమినల్ న్యాయ విజ్ఞాన శాస్త్రము(న్యాయశాస్త్రం)లోని ప్రధాన సూత్రము సూచించునదేమనగా ఖచ్చితమైన , విశదమైన ఎవిడెన్స్ వునప్పుడు మాత్రమే ఒక్ కేసు నిరూపించబడును . మరియు నైతిక నిర్ధారణపై ఏ వ్యక్తి కూడా శిక్షించబడరాదు.

12.2 సాక్షుల మటలలోని పొంతనలేని వైరుద్యమైనవిషయాల గురించి ఈ కోర్టు ఫ్యామల్ ఘోష్ (పైన పేర్కొన్న) కేసులో తీవ్రమైన వైరుధ్యాలు మరియు తొలగింపులు మధ్యగల తేడాను వివరించెను. అట్టివి ప్రాసిక్యూషన్ కేసును భౌతికంగా ప్రభావితము చేయునని సాక్షుల వాఙ్మూలములోని మరియు ఉపాంత బేధములు ఈ క్రింద విధముగా చూపించేను.

“68 పైన తెల్పిన చర్చ ద్వారా వైరుధ్యాలు లేక తొలగింపులు భౌతికమైనవి మాత్రమే వుండవలెను. అప్పుడే అవి తీవ్రమైన పర్యవసానమునకు దారితీమునని తెలియుచున్నది. ప్రతీ

ఒక్కతొలగింపును  చట్టములో వైరుధ్యాముగా తీసుకొనలేము. అందువలన అది ప్రాసిక్యూషన్ కేసును అనుమానించేలావుండును.”

12.3 ఎవిడెన్స్ పై ఆధారపడిన కేసు లేక అనుమతించబడని ఎవిడెన్స్ లేక ముఖ్య(నొక్కిచెప్పబడినది) భాగమైన ఎవిడెన్స్ ను అలక్ష్యము చేసినపుడు తప్ప, వాస్తవాల గూర్చిన ఏకకృత పరిశీలనలను ప్రవేశపెట్టినపుడు స్పెషల్ లీవ్ ద్వారా అప్పీలును దాఖలు చేసినా కేసును పునర్పరిశీలన చేయరాదని ఈ కోర్టు భార్వాద భోగింభై హిర్జిభై (పైన పేర్కొన్న )కేసులో వివరించేను. ఆ కేసులో నేరమును ట్రయల్ కోర్టు మరియు హై కోర్టు ఏకీకృతముగ కనుగొని రికార్డ్ చేయగాముఖ్యముగా ఎవిడెన్స్ లో స్వల్ప వైరుధ్యాలున్నవని సవాలు చేసిరి. అట్టి స్వల్ప వైరుధ్యాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వరాదని ఈ కోర్టు నొక్కి వాక్యాణించేను. ఒక సాక్షి సూక్ష్మమైన జ్ఞాపకశక్తి కలిగి వుండాలని ఎదురుచూడకూడదని కొన్ని సంఘటనలు ముఖ్యముగా అనుకోనివి జరిగినపుడు. సాక్షికి మతిమరుపు వచ్చే అవకాశమున్నదని ఈ కోర్టు ఈ కరణములను వివరించేను. పరిశీలనా శక్తి మనిషికీ మనిషికీ తేడాగా నుండును ... మనుషులు జరిగిన సంభాషణలు లేక వరుస సంఘటనలను యధాతధముగా గుర్తుంచుకోలేరు. ఎంత నమ్మకమైన సాక్షి అయిననూ కోర్టు వాతావరణమునకు గుచ్చినట్లుండే క్రాస్ ఎగ్జామినేషన్ మొదలగు వాటివలన తడబడును .

ఈ తీర్పు నుండి టతీయబడిన ఈ క్రింది పేరా ఉపయోగకరముగా నుండును :-

“5... వారి ఎవిడెన్స్ ను యోగ్యమైనదిగా  పరిగణించి ఆమోధించిరి అది వాస్తవముల గూర్చి చక్కగా పరిశీలించి స్పెషల్ కోర్టు రికార్డు చేయగా హై కోర్టు నిర్ధారించేను. వాస్తవాల గూర్చిన అట్టి ఏకీకృత పరిశీలన స్పెషల్ లీవ్ ద్వారా దాఖలు చేసిన అప్పీల్ లో పునర్ పరిశీలన చేయబడదు. అయితే ఈ క్రింద విషయాలు స్థిరపర్చపడాలి.

12.  1) పరిశీలన ఎవిడెన్స్ పై ఆధారపడకుండాచేసినపుడు లేక

2) పరిశీలన వక్రమైనదిగావున్నప్పుడు విచక్షణగల ఏవ్యక్తి అట్టి నేరము  కనిపించే దాని విలువను బట్టి  ఆ పరిశీలనను మెచ్చలేనప్పుడు.

3)  అంగీకరించలేనట్టి ఎవిడెన్స్ పై ఆధారపడి నిర్మితమైన ఎవిడెన్స్ పై పరిశీలన జరిగినప్పుడు ఒక వేళ దానిని దృష్టించకుండా తొలగిస్తే ప్రాసిక్యూషన్ కేసును తప్పుగా మార్చును లేక వారి ... పేరుచెడగొట్టును.

4.  కొంత ముఖ్య భాగమైన ఎవిడెన్స్ శిక్షపడిన వాని పక్షముగా త్రాసును వంచిన దానిని చూడలేక పోవుట, పట్టించుకోక పోవుట, లేక తప్పుగా తిరస్కరించుట.

ప్రస్తుత కేసు అటువంటి కోవలోనిది కాదు స్పెషల్ కోర్టు వారు నేరమును పరిశీలించి రికార్డు చేయగా హై కోర్టు నిర్ధారించగా ఎవిడెన్స్ లో స్వల్ప వైరుధ్యాలున్నావన్న ప్రాతిపదికగాఅట్టి పరిశీలనలను సవాల్ చేసిరి. అప్పీలుదారు ఎంతో ప్రయాసపడి ప్రాముఖ్యముగా చూపించిన ఎవిడెన్స్ లోని స్వల్ప వైరుధ్యాల కారణముగా అట్టి ఎవిడెన్స్ విలువను తిరిగి లెక్కించుటకు లేక

తిరిగి పరిగణించుటకు అనుమతించదగినది కాదని మేము భావిస్తున్నాము. స్వల్ప వైరుధ్యాలకు అధికమైన ప్రాధాన్యత ఇవ్వబడదు. దానికి సరైయైన కారణములున్నవి.

"1. సాధారణముగా ఒక సాక్షికి తీక్షణమైన జ్ఞాపకశక్తి వుండి, అతడు సంఘటనలోని అన్ని వివరాలను గుర్తు చేసుకొనునని అనుకోరాదు. మనసు తెరపై ఒక వీడియో టేప్ ను తిరిగి చూపించినట్లుగా అనుకోరాదు.

2. సాధారణముగా సంఘటనలు సాక్షిని ప్రభావితము చేయును. సాక్షి అట్టి ఊహించని సంఘటన వలన చాలా సార్లు ఆశ్చర్యమునకు గురియగును. కాబట్టి అతని మానసిక స్థితిలో ఆ సంఘటన తాలూకు అన్ని వివరములను గుర్తుంచుకొనునని అనుకోరాదు.

3. పరిశీలనా శక్తి మనిషికీ మనిషికీ తేడాగానుండును. ఒకరు గమనించిన సంగతి వేరొకరు గమనించలేకపోవచ్చును. ఒక వస్తువు, లేక ఒక కదలిక దాని రూపాన్ని ఒక మనిషి మనసుపై ముద్రించవచ్చును. కానీ, వేరొక మనిషి మనసుపై అది గమనించని పరిస్థితి ఉండవచ్చును.

4. సాధారణముగా, జనులు నిర్దిష్టముగా ఒక సంభాషణను మరియు విన్న విషయాలను గుర్తు తెచ్చుకొని అవే మాటలను తిరిగి చెప్పలేరు. సంభాషణలోని ముఖ్య సంగతిని గుర్తు తెచ్చుకోగలరు, ఒక సాక్షిని మానవ టేప్ రికార్డర్ గా అనుకుంటే అది అవాస్తవము.

5. సాక్షులను విచారించే సమయములో సాధారణంగా ఆ క్షణానికి వారు సంఘటన జరిగిన ఖచ్చితమైన సమయము లేక జరిగిన సంఘటన వ్యవధిని ఊహించి చెప్పెదరు, జనులు అటువంటి విషయాలలో ఖచ్చితమైన, నమ్మదగిన సంగతులను చెప్పగలరని అనుకోరాదు. మరల, అది ఒక్కో వ్యక్తి యొక్క సమయ అవగాహనపై ఆధారపడి, మనిషికీ మనిషికీ మధ్య తేడా వుండును.

6. సాధారణముగా, త్వరగా జరిగిపోయిన సంఘటనల క్రమము గానీ, తక్కువ వ్యవధిలో జరిగినది గానీ సాక్షి గుర్తు పెట్టుకొనునని అంచనా వేయరాదు. తరువాత సందర్భములో సాక్షిని ప్రశ్నించినపుడు అతడు తికమక పడవచ్చును, లేక సంఘటన వివరాలను కలిపేసి, సరిగా చెప్పలేకపోవచ్చును.

7. ఒక సాక్షి పూర్తిగా నిజాయితీపరుడైననూ కోర్టు వాతావరణముకును, గుచ్చిగుచ్చి అడిగే న్యాయవాది క్రాస్ ఎగ్జామినేషన్ కును బెదిరిపోయి వాస్తవాలను

గజిబిజిగా చెప్పవచ్చును. అతడు సంఘటన జరిగిన క్రమమును గూర్చి తికమక పడవచ్చును, లేక ఆ క్షణానికి ఊహించిన వివరాలను పూర్తి చేయవచ్చును. సాక్షి, తనను తెలివి తక్కువ వాడిగా చూస్తారనే భయముతో లేక అతడు సంఘటన గూర్చి నిజాయితీగా, నమ్మకముగా చెప్పిన దానిని నమ్మరేమో, అని అనుకొనును.

నిజానికి ఇది ఆ క్షణానికి క్రియ జరిగించే ఒక విధమైన రక్షణ కవచము."

(నొక్కి చెప్పబడినది)

12.4. గంగాధర్ బెహరా (పైన పేర్కొన్న) కేసులో సాధారణ వైరుధ్యాలు కోర్టులో సహజముగానే వచ్చునని ఈ కోర్టు మరల అధిక ప్రాముఖ్యత నిచ్చుచూ, ఈ క్రింది విధముగా పరిశీలనలు చేసెను:-

"15. ఎవిడెన్స్ లో చోటు చేసుకొనే సాధారణ వైరుధ్యాలు ఏవనగా, పరిశీలనలో మామూలుగా జరిగే పొరపాట్లు, కాలము గడిచిన కొలదీ జ్ఞాపక శక్తిలోని పొరపాట్లు, సంఘటన జరిగిన సమయములో అచేతనము, భయానకమైన మానసిక పరిస్థితి అనునవి సాక్షి ఎంత నమ్మకస్తుడైనా, నిజాయితీ పరుడైనా అతను వాటికి లోబడును. భౌతిక వైరుధ్యాలు సాధారణమైనవి కావు. మరియు ఒక సాధారణ వ్యక్తి నుండి వాటిని ఎదురుచూడరాదు. ఏ వైరుధ్యము ఏ జాబితా క్రిందకు వచ్చునో కోర్టులు చూచుకొనవలెను. సాధారణ వైరుధ్యాలు కక్షిదారుని కేసులోని వాస్తవాలను అడ్డగించకపోయినా, భౌతిక వైరుధ్యాలు ఆ విధముగా చేయును, ఈ విషయాలు ఈ మధ్య కాలములో కృష్ణ మోచి వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ [(2002) 6 ఎస్‌సిసి 81] కేసులో అగ్రస్థానమీయబడెను."

12.5. దగ్గర బంధుత్వము గల సాక్షుల యొక్క ఎవిడెన్స్ ను పరిశీలించుట గూర్చి, ఈ కోర్టు గంగాభవాని (పైన పేర్కొన్న) కేసులో ఈ క్రింది సూత్రములను వివరించెను:

"15. .... ఒక కేసులో ఒక దోషి/నిందితుడు గూర్చి ఒక నిర్ణయానికి వచ్చే ముందు దగ్గర బంధువులిచ్చిన ఎవిడెన్స్ ను సూక్ష్మముగా పరీక్షించి పరిశీలించవలసిన ఆవశ్యకత గూర్చి చట్టపరముగా స్థిర పర్చిన ఒక నిబంధన. ఆ విధముగా, సాక్షులు ఒకరితో నొకరు లేక మృతునితో బంధుత్వము కలవారన్న ఒక్క కారణముతో వారి ఎవిడెన్స్ పై అపనమ్మకముంచరాదు....."

(నొక్కి చెప్పబడినది)

12.6. రామ్ నరేశ్ (పైన పేర్కొన్న) కేసులో ఈ కోర్టు వారు నిందితుడు విచారణ సమయములోనూ, సిఆర్‌పిసిలోని సెక్షన్ 313 క్రింద కోర్టులో పరీక్షించునప్పుడును నిందితునికి మౌనము పాటించే హక్కును గుర్తించినప్పటికీ, అదే సమయములో మౌనము పాటించుట వలన వచ్చే పరిణామాలు మరియు అతనికి వ్యతిరేకముగా నున్న పరిస్థితులు గూర్చి వివరించే అవకాశమును పొందలేకపోవుట మరియు చట్ట ప్రకారము వ్యతిరేక నిర్ణయానికి అనుమతించబడుట మొదలగు వాటికి అగ్రస్థానమిచ్చెను. ఈ కోర్టు పరిశీలించిన తరవాత ఈ క్రింది విధముగా తీర్మానించెను:

> “49. సిఆర్‌పిసిలోని సెక్షన్ 313 ప్రకారము, కేసు విచారణ సమయములోను, కోర్టు సమక్షములోనూ, నిందితునికి మౌనముగా నుండే స్వేచ్ఛ కలదు. సిపిసిలోని సెక్షన్ 313 కింద అతని వాంగ్మూలమును రికార్డు చేయుచున్నప్పుడు నిందితుడు మౌనమును పాటించవచ్చును, లేక రికార్డు చేయుచున్న దానిని పూర్తిగా ఖండించవచ్చును. అయితే, కోర్టుకు ఒక నిర్ణయానికి వచ్చే హక్కు గలదు. చట్ట ప్రకారము ఆమోదించబడినపుడు అది వ్యతిరేక నిర్ణయమైననూ కావచ్చును.
>
> 52. సిఆర్‌పిసిలోని సెక్షన్ 313 క్రింద భౌతిక ఎవిడెన్స్ ను నిందితునికి తెలుపుట కోర్టు బాధ్యత అన్నది చట్టములో స్థిరపర్చబడిన సూత్రము. ఒక వాంగ్మూలమును సిఆర్‌పిసిలోని ఈ నిబంధన క్రింద రికార్డు చేయుటలో ముఖ్య ఉద్దేశాలలో ఒకటి ఏమనగా, అతనికి వ్యతిరేకముగా నున్న పరిస్థితుల గూర్చి వివరించే అవకాశము నిందితునికి ఇచ్చుటకును మరియు నిందితుడు ఒకవేళ కోరినట్లయితే తనను తాను రక్షించుకొనుటకు వీలును కల్పించుట. కానీ, ఒకసారి అతడు ఈ అవకాశమును ఉపయోగించుకొనకపోతే, చట్ట ప్రకారము పర్యవసానములు జరిగిపోవును. నిందితుడు ఈ అవకాశమును వుపయోగించుకుంటే, సిఆర్‌పిసిలోని సెక్షన్ 313 కింద రికార్డు చేయబడిన అతని వాంగ్మూలము, ఇంతవరకు ప్రాసిక్యూషన్ కేసును సమర్థించినది, అతనికి శిక్ష విధించుటకు అతనికి వ్యతిరేకముగా వాడుకొనబడును. చివరి దాని ప్రకారము కూడా, అతడు చట్ట ప్రకారము జరిగే పర్యవసానములను ఎదుర్కొనును.”

(నొక్కి చెప్పబడెను)

> 12.7 ఎవిడెన్స్ చట్టములోని సెక్షన్ 106 ప్రకారము వివరించాల్సిన బాధ్యతగూర్చిన సూత్రములని ఈ కోర్టు స్పష్టముగా తెలిపెను

మరియు వివరణ ఇవ్వాల్సిన ఆవశ్యకత పర్యవసానములను సత్ పాల్ (పైన పేర్కొన్న) కేసులో ఈ కోర్టు వారు ఈ క్రింది విధముగా విశదపర్చిరి:-

“6. ఆయా వాదనలను, రికార్డులోగల ఎవిడెన్స్ ను మేము పరిగణించితిమి. దీనిలో ప్రత్యక్ష సాక్షులెవరూ సంఘటనలో లేరు. కానీ, దీనిలో పరిస్థితులు, మరియు చనిపోయిన బిడ్డ చివరిసారిగా అప్పీలుదారుతోనుండగా చూచిరన్న వాస్తవము మాత్రమే వున్నది. క్రిమినల్ న్యాయ విజ్ఞాన శాస్త్రము మరియు న్యాయపరమైన అసంఖ్యాక కేసులు ‘చివరిసారిగా చూచెను’ అను సిద్ధాంతమును పరిస్థితుల దృష్ట్యా గల ఎవిడెన్స్ లో ఒక కోణముగా భావించి, వర్తింపచేసి ప్రాథమిక సూత్రాలను పునః పరిశీలన చేయుటకు అనుమతించవు. వివరముగా చెప్పాలంటే, అట్టి ఎవిడెన్స్ బలహీనమైనరీతిగా వుండి దానంతట అదే నిర్ధారణ చేయుటకు తగనిది. కానీ, తక్కిన పరిస్థితులతో కలిసినపుడు అనగా చనిపోయిన బిడ్డ చివరిసారిగా అప్పీలుదారుతో వుండగా చూచిన సమయము మరియు దాదాపు అదే సమయానికి మృతదేహమును స్వాధీనపర్చుకొనుటవలన ఎవిడెన్స్ చట్టములోని సెక్షన్ 106 కింద చావు ఎటువంటి పరిస్థితులలో సంభవించెనో అన్న విషయాన్ని నిందితురాలు వివరించబద్ధురాలైయున్నది. ఒకవేళ నిందితురాలు వివరణ ఇవ్వకపోయిన లేక తప్పు వివరణ ఇచ్చినా, లేక పారిపోయినా నేర ఉద్దేశము స్థిరపర్చబడును. దానిని సమర్థించే ఎవిడెన్స్ అందుబాటులో ఈవిధంగా వుంది. స్వాధీనము ఛేసుకున్నది లేక పరిస్థితులనే గొలుసు నిందితురాలి నేర నిర్ణయమునకే దారితీయుట ఎలాంటి ఊహాజనిత అమాయకత్వముతో పొసగకపోవుట కాబట్టి దాని ఆధారముగా శిక్ష విధించవలెను. ఒకవేళ దీనిలో ఏదైనా అనుమానమున్నా, లేక పరిస్థితులనే గొలుసులో అడ్డంకి ఏర్పడినా నిందితురాలికి (బెనిఫిట్ ఆఫ్ డౌట్) సందేహాస్పదపరమైన లబ్ధి చేకూరును. కాబట్టి, సిద్ధాంతమును అమలు చేయుటకు ప్రతి ఒక్క కేసును వాటిలోని వాస్తవాలపై పరీక్షించవలెను”

(నొక్కి చెప్పబడెను)

12.8 సత్యసింగ్ మరియు వేరొకరు వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరాఖండ్ (2022) 5 SCC 438 కేసులో, నిందితునికి వ్యతిరేకముగా ప్రాథమిక వాస్తవాలను ప్రాసిక్యూషన్ నిరూపించలేకపోయినపుడు, ఎవిడెన్స్ చట్టములోని సెక్షన్ 106 నిందితుని నేర నిరూపణ అనే ప్రథమ కర్తవ్యమునుండి ప్రాసిక్యూషన్ వారిని విడిచిపెట్టదని ఈ కోర్టు ఈ క్రింది విధముగా నొక్కి వక్కాణించెను:

“19.... ఎలాంటి పొరపాటు లేకుండా ఆరోపించబడిన నేరము నిందితుడు తప్ప వేరెవరూ చేయలేదనే నిర్ధారించగల పూర్తి గొలుసుగా ఏర్పడిన పరిస్థితులను రుజువు చేయుటలో ప్రాసిక్యూషన్ ఘోరముగా విఫలమైనదని కోర్టువారి అభిప్రాయము. ప్రభుత్వ తరపు న్యాయవాది శ్రీ మిశ్రా ఆధారపడిన ఎవిడెన్స్ చట్టములోని సెక్షన్ 106 కూడా తప్పుగా ప్రవేశపెట్టిరి. ఎందుకంటే ప్రాసిక్యూషన్ వారు నిందితుని నేరమును నిరూపించవలసిన బాధ్యతనుండి సెక్షన్ 106 ప్రాసిక్యూషన్ ను తప్పించదు”

12.9 పైన చూపినది మాత్రమేకాక, ఈ కోర్టువారు సబిత్రి సామంతరే వర్సెస్ స్టేట్ ఆఫ్ ఒడిశా: 2022 SCC Online SC 673 కేసులో ఇచ్చిన తీర్పును ఉపయోగకరముగా పరిశీలించవలెను. ఆ కేసులో ఎవిడెన్స్ చట్టములోని సెక్షన్ 106 ను సూచిస్తూ, పరిస్థితుల దృష్ట్యా గల ఎవిడెన్స్ పై ఆధారపడి, ఈ కోర్టులోని త్రిసభ్య ధర్మాసనము ఈ విధముగా గమనించిరి. ఒక వేళ నిందితునికి వేరే ఉద్దేశమున్నచో, అట్టి వాస్తవాలు ప్రత్యేకించి అతనికిమాత్రమే తెలిసినవి, అతడు నిరూపించవలెను. ఒకవేళ, పరిస్థితుల దృష్ట్యా గల ఎవిడెన్స్ పై ఆధారపడిన కేసులో నిందితుడు నేర సంబంధిత ప్రశ్న సమాధానము ఇవ్వక తప్పించుకున్నా, లేక అవాస్తవమైన జవాబునిచ్చినా, అట్టిది సంఘటనలనే గొలుసుకు అదనపు లింకుగా అమరును. ఈ కోర్టు ఇంటర్ ఏలియా ఈ క్రింది విధముగా తెలిపేను.

“19. ఏ విధముగానైననూ, నిందితుని నేరమును నిరూపించే బాధ్యతనుండి ప్రాసిక్యూషన్ ను విడిపించుట సెక్షన్ 106 ఉద్దేశ్యము కాకపోయినప్పటికీ ప్రాసిక్యూషన్ వారు సంఘటనలనే గొలుసును విజయవంతముగా కూర్చగలిగి, వాటి ద్వారా నిందితునికి వ్యతిరేకముగా సహేతుకమైన నిర్ణయము చేయగలిగిన కేసులకు సెక్షన్ 106 వర్తించును. మరియు పరిస్థితుల దృష్ట్యా గల ఒక ఎవిడెన్స్ కేసులో నేరమును గూర్చిన ప్రశ్నకు నిందితుడు/నిందితురాలు ఒకవేళ జవాబు చెప్పక తప్పించుకున్నా లేక అవాస్తవమైన జవాబుచెప్పినా, అట్టి జవాబే సంఘటనలనే గొలుసులో అదనపు లింకుగా చేరును.”

13. పైన తెలిపిన సూత్రములను దృష్టిలో పెట్టుకొని మరియు ఎవిడెన్స్ ను పూర్తిగా తిరిగి పరిశీలించుట ఈ అప్పీల్ పరిధిలో లేదని మరల మరల చెప్పుచూ, ఒక వేళ ఏకీకృత పరిశీలనలు గూర్చి ఈ కేసులో ఏదైనా జోక్యము అవసరమా అని మేము పరీక్షించవలెను.

14. ఈ కేసులో కొన్ని ప్రాథమిక విషయాలలో ముఖ్యముగా పరిస్థితులపరమైన ఎవిడెన్స్ విషయములో పెద్దగా విభేదము లేదు. అప్పీలుదారు భర్త ఎక్కువగా విదేశములోనే నివసిస్తున్నాడు మరియు అప్పీలుదారు ఎక్కువగా ఆమె తల్లిదండ్రులతో కోలక్కుడి లో నివసించును. సాక్షి PW-1, PW-2 మరియు PW-3 ప్రాసిక్యూషన్ కేసును సమర్థించగా, అప్పీలుదారు తండ్రి PW-6 జమాల్ మహమ్మద్ ప్రాసిక్యూషన్ కేసును సమర్థించలేదు. మరియు ప్రతికూల సాక్షిగా ప్రకటించబడెను. తేదీ 18-06-2007 నాడు అప్పీలుదారు తన తండ్రితోను, బిడ్డతోనూ కోలక్కుడి నుండి పెరంబలూర్ కు వచ్చినదనే విషయము మాత్రము విభేద రహితము గా వుంది. అప్పీలుదారు కూతురు, బాధిత బిడ్డ తేదీ 21-06-2007 మానవ కృత వధ (హోమీసైడల్ డెత్) ద్వారా చనిపోయెను.

15. PW-6 జమాల్ మహమ్మద్ ఇచ్చిన సాక్ష్యము ప్రకారము అతడు బాధిత బిడ్డను PW-1 బషీరా వద్ద విడిచిపెట్టి, తేదీ 20-06-2007 నాడు తన కుమార్తె అనగా అప్పీలుదారుతో కలిసి కోలక్కుడికి తిరిగి వెళ్లేను. ఈ కేసులో ఇదే తీవ్రమైన విభేదము గల భాగము. ప్రాసిక్యూషన్ వారి కేసు ప్రకారము, అప్పీలుదారు బాధిత బిడ్డతో పెరంబలూర్ లోనే వున్నదని తేదీ 21-6-2007 ఉదయము ఆమె అత్త (PW-1) ఇంటిలో లేని సమయములో బిడ్డకు ఊరి బిగించేను. PW-6 జమాల్ మహమ్మద్ చెప్పిన ప్రకారము ఆ సంబంధిత సమయములో అప్పీలుదారు పెరంబలూర్ లో లేదు; బిడ్డ యొక్క మరణవార్త వినిన తరువాత తేదీ 21-6-2007 మధ్యాహ్నము పెరంబలూర్ కు అతనితో కలిసి వచ్చెను. అనంతరము ఆమె అరెస్ట్ చేయబడెను. మరికొందరు ప్రాసిక్యూషన్ సాక్షులకు కూడా క్రాస్ ఎగ్జామినేషన్ లో అదే సలహాలివ్వబడెను. ఈ విషయాలు ఎలిబీ గూర్చిన ప్రస్తావనను సూచించును మరియు అప్పీలుదారు తరపు న్యాయవాది దానిపై ఆధారపడెను.

15.1 ట్రయల్ కోర్టు మరియు హైకోర్టు రికార్డులోని ఎవిడెన్స్ ను పరీక్షించి, విశేషమైన లక్షణాలు గల కేసుకు సంబంధించి PW-6 జమాల్ మహమ్మద్ చెప్పిన దానిని సమర్థించే ఎవిడెన్స్ రికార్డులో లేదని ఎలిబీగూర్చి చేసిన మనవిని నిరాకరించెను. జమాల్ మహమ్మద్ తేదీ 20-06-2007 నాడు తన కుమార్తెను కోలక్కుడి గ్రామమునకు తిరిగి తీసుకొని వెళ్ళేనని చెప్పెను. అప్పీలుదారు/నిందితురాలు సంఘటన జరిగిన సమయములో, సంఘటన జరిగిన స్థలములో తను లేనని నిరూపించుటకు ఎలాంటి సాక్ష్యమును చూపించలేదు. అంతేకాక, PW-1, PW-2 మరియు PW-3 ఒకే విధముగా వారి వాంగ్మూలములను కొనసాగిస్తూ, అప్పీలుదారు సంఘటన జరిగిన సమయములో సంఘటనా స్థలములో ఉన్నదని తెలిపిరి. ఇద్దరు స్వతంత్ర సాక్షులు, PW-4 షార్ ఫున్నీసా PW-1 యొక్క ఇంటి స్వంతదారు మరియు PW-1 యొక్క పొరుగింటావిడ PW-5 తిరుజ్యోతి వారి సాక్ష్యములో అప్పీలుదారు చనిపోయిన బిడ్డతో లేక చనిపోయిన బిడ్డవద్ద,

సంఘటనా స్థలములో కూర్చొని వుండుట వెంటనే చూచితిమని చెప్పిరి. PW-2 మరియు PW-3 యొక్క సాక్ష్యములను త్రోసిపుచుటకు కారణమేమియు కనబడకపోయిననూ, ఆ సాక్షులు దగ్గర బంధువులు అయినందున అప్పీలుదారుకు మేలు జరిగేలా సాక్ష్యము ఇచ్చివుండరనే ఉద్దేశముతో, వాదనలకొరకు వారి సాక్ష్యమును ప్రక్కన పెట్టిరి, PW-4 మరియు PW-5 యొక్క సాక్ష్యాలను నమ్మకపోవుటకు, వాటిని త్రోసిపుచుటకు ఏ కారణము కనిపించదు. PW-4 మరియు PW-5, అప్పీలుదారు ఆ సమయానికి సంఘటన స్థలములో వున్నానని సాక్ష్యము ఎందుకు చెప్పివుంటారో అని ఆలోచిస్తే, చిన్న ఆధారము కూడా కనపడలేదు.

15.2 పైన తెల్పిన దానిని ప్రక్కన పెడితే, అప్పీలుదారును తేదీ 21-6-2007 అనగా సంఘటన జరిగిన రోజే, సంఘటన జరిగిన 9 గంటల తర్వాత బస్ స్టాండ్ లో అదుపులోనికి తీసుకొనిరనే వాస్తవము మిగిలివున్నది. అయిననూ, PW-6 జమాల్ మహమ్మద్ చెప్పిన థియరీలో తేదీ 20-6-2007 నాడు అప్పీలుదారు అతనితో కొలక్కడికి ప్రయాణించినదనీ మరియు తేదీ 21-6-2007 నాడు తిరిగి పెరంబలూర్ కు ప్రయాణించినదని చెప్పినది తిరస్కరించబడెను. అన్నీ విషయాలు కలిపి చూస్తే ఎలిబీ కొరకు చేసిన మనవిని నిరాకరించాలనే తర్కముతో కూడిన తుది నిర్ణయానికి దారి తీయును.

16. అప్పీలుదారు తరపు న్యాయవాది అధిక ప్రాముఖ్యతనిచ్చి, విస్తృతముగా వాదించిన మరొక గొప్ప విషయము, PW-1 బషీరా చెప్పిన దానికి సంబంధించి కొన్ని వైరుధ్యాలు కనబడుచున్నవనెను, ఆమె పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదును, కోర్టులో ఆమె ఇచ్చిన వాంగ్మూలమును పోల్చి చూచినపుడు తేడా కనపడేననెను కొన్ని అటువంటి వైరుధ్యాలు వున్నవనుటలో సందేహములేదు. మొదటి సారి కొన్ని సందేహాలు వచ్చి, PW-1 యొక్క సాక్ష్యమును నమ్మాలా? వద్దా అని అనుమానము కలుగును. ఏది ఏమైనా రికార్డును నిశితముగా పరిశీలించినపుడు PW-1 బషీరా చెప్పిన వైరుధ్యాలు, వ్యతిరేకతలుగా చెప్పబడినవాటిని సాధారణమైనవిగాను సహజమైనవిగాను మాత్రమే పరిగణించాలి. లేక ఆమెకు సరియైన అవగాహన లేకపోయిన ఫలితముగా అట్టి వైరుధ్యాలు ఏర్పడినవని భావించాలి.

16.1 PW-1 అప్పీలుదారుకు అత్త మరియు బాధిత బిడ్డకు నాన్నమ్మ. కేసులోని మొట్టమొదటి వైరుధ్యమేమనగా, ఆమె ఫిర్యాదులో, ఆమె ఇంటినుండి ఉదయము ఇడ్లీ తెచ్చుటకు బయలుదేరినదనీ, డబ్బులు తీసుకొని పోలేదని చెప్పెను. కానీ, ఆమె

వాంగ్మూలములో అప్పీలుదారు ఆమెకు 100 రూపాయలిచ్చి ఇడ్లీ తెమ్మని చెప్పినదని పేర్కొనెను. ఫిర్యాదులో వేరొక కనిపించే పెద్ద వైరుధ్యమేమనగా, అప్పీలుదారు సంఘటన స్థలమునుండి పారిపోయినదనెను. కానీ, ఆమె వాంగ్మూలములో అప్పీలుదారును పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్ళినట్లుగా చెప్పెను. మూడవదిగా ఆమె మార్కెట్ నుండి ఇల్లు చేరుకొనిన తర్వాత ఆమె ఏమి చూచినది, ఏమి చేసినది అను విషయాల గూర్చికూడ ఫిర్యాదులోనూ, ఆమె వాంగ్మూలములోనూ తేడాలున్నవి. ఇట్టి వైరుధ్యాల వలన ఆమె సాక్ష్యము మరియు ప్రాసిక్యూషన్ కేసును త్రోసిపుచ్చాలా అన్నది ప్రశ్న.

16.2 ఈ అభిప్రాయములో ట్రయల్ కోర్టు విషయాన్ని సరిగానే విశ్లేషించి, సరిగానే పరిశీలించినది. PW-1 వయసు 65 సమత్సరాలు ఆమె కోర్టులో సంఘటన జరిగిన సంవత్సరము తరువాత తన జ్ఞాపకశక్తినుపయోగించి వాంగ్మూలమిచ్చునపుడు, అటువంటి వైరుధ్యాల కారణంగా మొత్తముగా ఆమె సాక్ష్యమును త్రోసిపుచ్చరు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మరియు వాంగ్మూలమునుండి సంబంధిత సంగతులు వెలికితీసినచో, అవి ఈవిధముగా నున్నవి: బిడ్డను అప్పీలుదారువద్ద విడిచిపెట్టి PW-1 ఉదయమునే తినుబండారములు తెచ్చుటకు ఇంటినుండి బయటికి వెళ్ళేను; మరియు ఆమె తిరిగి వచ్చినపుడు బిడ్డ చనిపోయివుండుట చూచెను. మరియు అప్పీలుదారు బిడ్డవద్ద వుండుట చూచెను. ఒకవేళ ఆమె అప్పీలుదారు ఇచ్చిన డబ్బు తీసికొని మార్కెట్ కు వెళ్ళినదా? లేక డబ్బులు తీసుకోకుండ వెళ్ళినదా అన్న విషయం మా దృష్టిలో ఆమె యొక్క మొత్తము సాక్ష్యమును అధిగమించదు, అలాగే తక్కిన సాక్షుల యొక్క సాక్ష్యములు కూడా, మరియు చెప్పబడిన సాక్షి PW-1 అప్పీలుదారును సంఘటన తరువాత పోలీస్ స్టేషన్ కు తీసుకొని వెళ్ళిరని వాంగ్మూలము ఇచ్చునపుడు ఆమె జరిగిన వాస్తవాల క్రమమును మరచిపోయినట్లు కనిపించుచున్నది. రికార్డులో, అప్పీలుదారును మధ్యాహ్న కాలసమయములో బస్ స్టాండ్ లో అరెస్ట్ చేసిరని స్పష్టముగా, స్థిరముగా నున్నది. కానీ, సంఘటన జరిగిన వెంటనే ఆమెను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వెళ్ళిరా, లేదా అను విషయము గూర్చి ఎక్కడా తెలుపలేదు, ఈ విషయముగూర్చి అధికారిక సాక్షి PW-10 సుబ్బులక్ష్మికి ప్రతిపాదన ఇవ్వబడెను. ఆమె కూడా విశేషముగా ఖండించెను. PW-1 యొక్క వాంగ్మూలములోని అట్టి వైరుధ్యంకూడ ఎలాంటి సంబంధము కలిగివుండదు. వాటి మూలముగా రెండు కోర్టులయొక్క ఏకీకృత నిర్ణయాలు త్రోసిపుచ్చబడవు. PW-1 ఫిర్యాదులో అప్పీలుదారు బిడ్డకు ఊరి వేయుచుండగా చూచితినని చెప్పినది కూడా సంఘటన జరిగిన వెంటనే హెచ్చుమీరిన వాంగ్మూలముగా చెప్పవచ్చును. మిగతా సాక్షులు స్వతంత్ర సాక్షులైన PW-4 మరియు PW-5 తో కలిసి నేర స్థలమును చేరుకొనినవారు, అప్పీలుదారు మృతురాలైన

బిడ్డతో సంఘటనా స్థలములో సంఘటన జరిగిన వెంటనే హాజరుగా వున్నదన్న విషయాన్ని ఒకే విధముగా వారి సాక్ష్యములలో తెలిపిరి.

16.3 మొత్తము విషయాన్ని సమీక్షించిన తరువాత, PW-1 కేసును ఒకే రీతిగా చూపలేకపోయినందున మొత్తము ప్రాసిక్యూషన్ కేసుపై అపనమ్మకముతో త్రోసిపుచుటకు మాకు ఎలాంటి కారణము కంపించుటలేదు. ప్రైవేట్ (వ్యక్తిగత) సాక్షులనుండే కాకుండా అధికారిక సాక్షుల సాక్ష్యముల ద్వారాకూడా సంబంధిత వాస్తవములు రుజువు చేయబడెను. ప్రస్తుత కేసులో గమనించిన వైరుధ్యాలు చెప్పాలంటే స్వల్ప విభేదములు లేక ఏకరీతిగా లేనివి లేక.. మరియు ఈ కోర్టువారు భార్వాడ భోగిన్ భాయి హిరిజీ భాయ్ (పైన పేర్కొన్న) కేసులో ఈ కోర్టువారు తిరిగి గణించిన కారణములను హేతు బద్ధముగా సూచించదగినవి. ఈ కేసులో, స్వల్ప వైరుధ్యాలు ఎవిడెన్స్ లో చోటు చేసుకొనును. కానీ, వాటికి అధిక ప్రాధాన్యత ఇవ్వరాదు.

17. అప్పీలుదారు ఆమె చీరను బిడ్డ మెడచుట్టు బిగించి ఉరివేసినదన్న వాంగ్మూలముతో పోస్ట్ మార్టం (శవపరీక్ష) తో సరిపోలదని చేసిన వాదన కూడా చెల్లదు. వైద్యాధికారులు – బిడ్డ ఉరి వేయుటవలన బాధింపబడేననీ మెడచుట్టూ 20 cm పొడవు 2 cm వెడల్పు గల గాయమున్నదనీ మరియు థైరాయిడ్ కార్టిలేజ్ ఎముక విరిగినదనీ గమనించిరి. ఒకవేళ చీరకొంగును మెలితిప్పి మెడ చుట్టూ వేసి, ఉరి బిగించినచో, అటువంటి గాయము ఏర్పడుటకు అవకాశముండునని PW-8 కూడా అభిప్రాయపడెను. ప్రశ్నార్థకమైనట్టి చీరను అప్పీలుదారునుండి స్వాధీనపర్చుకొనిరి. ఆ చీరపై రక్తపు మరకలు గుర్తించిరి.

18. ఈ కేసులోని వాస్తవాలు మరియు పరిస్థితులనుబట్టి, ప్రాసిక్యూషన్ వారు వీనిలోని ఉద్దేశమును సూచించిరి. అనగా, అప్పీలుదారుకు అత్తింట్లో వుండకూడదనే కోరిక వున్నదనీ, బిడ్డ కారణముగానే ఆమె అత్తింట్లోనే వుండాలని బలవంతపెట్టుటవలన, చెప్పుటకు చాలా క్లిష్టమైన విషయమైనా, ఆమె బిడ్డ బ్రతికివుండాలని కోరుకోలేదు. అదే సమయములో దానిని పూర్తిగా కొట్టివేయలేము. ముఖ్యముగా తేదీ 18-06-2007 వరకు అప్పీలుదారు ఆమె తల్లిదండ్రులవద్దనే వున్నదనీ, భర్తయొక్క కుటుంబముతో కలిసి బిడ్డను పెంచే ఉద్దేశముతో ఆమె బలవంతముగా పెరంబలూర్ కు రావలసి వచ్చినదనే విషయాన్ని గమనించాలి.

19. అప్పీలుదారు తరపు వాదనలో ఆమె భర్తను ప్రాసిక్యూషన్ విచారించలేదనీ కాబట్టి ఆమె కేసు ముందుకు సాగుటకు వీలులేదని పేర్కొనెను. సంఘటనా సమయములో ఆమె భర్త దేశములో లేడనీ, ప్రాసిక్యూషన్ వారిచే స్థిరపరచబడవలసిన మెటీరియల్ ఎవిడెన్స్ కు

సంబంధించిన ప్రత్యక్ష సాక్షి కాదనీ వాదించెను. వేరే విధంగా చెప్పాలంటే, ఒక వేళ అప్పీలుదారు ఆమె భర్తను భౌతిక సాక్షిగా అనుకొంటే, అతనిని విచారించవలెనని కోర్టుకు మనవి చేసుకొనుటకు ఏదీ ఆమెకు ఆటంకం కాదు, మరియు సి ఆర్ పి సి లోని సెక్షన్ 313 కింద ఆమెను పరీక్షించుచున్నపుడు ఈ విషయమై ప్రత్యేకమైన వాదనలు కోర్టుకు వినిపించుటకు ఆమెకు ఎలాంటి అడ్డంకీ లేదు.

20. సి ఆర్ పి సి లోని సెక్షన్ 313 కింద స్టేట్ మెంట్ కు సంబంధించి, అప్పీలుదారు ఎటువంటి వివరణ ఇవ్వలేదు మరియు ఆమెకు వర్తింపచేసిన పరిస్థితులను కాదనుట తప్ప ఎలాంటి వాంగ్మూలము ఇవ్వలేదు. ప్రస్తుత కేసులోని వాస్తవాలగూర్చి ప్రాసిక్యూషన్ ఎవిడెన్స్ ప్రకారం బాధిత బిడ్డ అప్పీలుదారుతోనే చివరిసారిగా చూడబడేనని రూఢిగా రుజువుచేయబడెను. బిడ్డ చావుకు దారితీసిన పరిస్థితులను ఆమె వివరించవలసివుంది. ఆమె అట్లు చేయుటకు మరియు ఎలాంటి పరిస్థితులలో చావు సంభవించెనో వివరించుటలో విఫలమైనందున ఎవిడెన్స్ చట్టములోని సెక్షన్ 106 అప్పీలుదారుకు చాలా వ్యతిరేకముగా పనిచేస్తుంది. పైన సూచించిన తీర్పులను ముఖ్యముగా సప్తాల్ మరియు సబిత్రి సమంతరీ (పైన పేర్కొన్న) కేసులోని తీర్పులు గమనించదగినవి.

21. రికార్డులో గ్రహించబడిన మొత్తము మెటీరియల్ మరియు ట్రయల్ కోర్టు మరియు ఉన్నత న్యాయస్థానమువారు రికార్డు చేసిన వారి పరిశీలనల దృష్ట్యా ఏకీకృతముగా వాస్తవాల పరిశీలన జరిగినందున జోక్యము చేసుకోదగిన కేసు కాదని మా అభిప్రాయము.

22. జరిగిన పరిస్థితులలో ప్రస్తుత కేసు అపరాధిక మానవవధగా (కల్పబుల్ హోమిసైడ్) మాత్రమేనని హత్యకాదని మరలా వినిపించిన వాదనలు నిరాకరించిరని గమనించబడెను. అప్పీలుదారుకు ఆమె అత్త (PW-1) తో సంఘటన జరిగిన రోజు ఉదయము అప్పీలుదారు ఆమె తండ్రి ఇంటికి వెళతానన్నందుకు గొడవ జరిగినది. దానిని లెక్కలోనికి తీసుకున్నా, అట్టి గొడవ అంత గంభీరమైనదై హఠాత్తుగా కోపము తెప్పించినదని చెప్పలేము. రికార్డు ప్రకారము రుజువైన పరిస్థితులు మరియు నేరము చేసిన పద్ధతి, ప్రస్తుత కేసు ఐ పి సి లోని సెక్షన్ 300 లోని ఏ ఒక్క మినహాయింపుక్రిందకు రాదని స్పష్టముగా తెలిపెను మరియు అప్పీలుదారుకు ఐ పి సి లోని సెక్షన్ 302 కింద విధించబడి నిర్ధారణ చేయబడిన శిక్షను తప్పుపట్టలేము.

23. పైన తెల్పిన వాటి దృష్ట్యా, ఈ అప్పీల్ విఫలమైనది. కాబట్టి కొట్టివేయబడెను.

(దినేష్ మహేశ్వరి) న్యాయమూర్తి

(బేలా ఎం.త్రివేది) న్యాయమూర్తి

న్యూ ఢిల్లీ.

ఫిబ్రవరి 22, 2023